సూర్య దినపత్రిక
www.suryaa.com



విలేకరులు కావలెను

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ..

పాల్వంచ రూరల్, పినపాక, మణుగూరు రూరల్, కొత్తగూడెం టౌన్,

నోట్ : అనుభవం కలిగిన వారికీ ప్రాధాన్యత ఇవ్వబడును.

జిల్లా బ్యూరో ఇంచార్జ్ మహమ్మద్ షఫీ, సెల్ : 9704743255



సూర్య దినపత్రిక
www.suryaa.com
18వ వసంతంలోకి...

ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం

మంగళవారం 29, ఏప్రిల్ 2025 8 పేజీలు





# భూ భారతితో రైతులకు భూ భద్రత.!

- గిరిజన ప్రాంతాల్లో భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కమిటీ
- ఆనాటి దరణితో కష్టాలు ఈనాటి భూభారతితో రైతులకు సుఖాలు
- సమస్యల పరిష్కారానికి రైతుల వద్దకే అధికారులు
- భూ భారతి అవగాహన సదస్సులో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి

**అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)-** ఆనాటి ధరణి తో రైతులకు ఏర్పడిన కష్టాలకు ఈనాటి భూభారతితో రైతులకు సుఖాలు చేకూరుతాయని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి చట్టం2025లో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట శ్రీశ్రీ ఫంక్షన్ హాల్ నందు సోమవారం నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సుకు ముఖ్యఅతిథిగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ గిరిజన ప్రాంతంలో గిరిజనులు గిరిజనేతరులు తరతరాలుగా అన్నదమ్ములుగా, అక్క చెల్లెలుగా జీవిస్తున్న ఈ ప్రాంతంలో ఈ మాయదారి ధరణి వచ్చి వారిని శత్రువులుగా మార్చిందన్నారు.



2లో

# భూ భారతి చట్టం రైతులకు వరం :ఎమ్మెల్యే మట్టా

భూ భారతి చట్టం పై అవగాహన సదస్సులో పాల్గొన్న ఎంపీ రామసహాయం, ఎమ్మెల్యే మట్ట, కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్





7లో

# రైతులను ఇబ్బందులు పెట్టొద్దు...

- ధ్యానం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలి
- పంట కొనుగోలు చేసి, మిల్లులకు తరలించాలి
- వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ
- ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



2లో

# భూ భారతితో రైతులకు భూ భద్రత.!







మొదటి పేజీ తరువాయి

ఆనాటి చట్టంలో లొసుగులు కారణంగా ప్రజలు అనేక ఇబ్బందులు, కష్టాలు పడ్డమాట వాస్తవం అని అన్నారు. దానివల్ల గత ఎన్నికల్లో ఆనాటి ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన మరుక్షణమే ప్రజల సమస్యల పరిష్కారానికి, పేదవాడి కన్నీరు తుడిచే విధంగా ప్రజలందరికీ ఉపయోగపడే నిజమైన చట్టాన్ని ఈ భూభారతిని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి నాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా ప్రజలకు అంకితం చేసామన్నారు. గత ప్రభుత్వం అర్ధరాత్రి దొరవారి కుటుంబ సభ్యులు, అనుచరులకు ఉపయోగపడే విధంగా ధరణి చట్టాన్ని రూపొందిస్తే ఈనాటి ఇందిరమ్మ ప్రభుత్వం తరతరాలుగా తాతలు, ముత్తాతలు నుంచి ఏ భూమి నైతే సాగు చేసుకుంటూ ఉన్నారో వారికి ఈ చట్టం ద్వారా న్యాయం జరుగుతుందన్నారు. సామాన్య రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోగానే ఎమ్మార్వో, ఆర్డీవో, అడిషనల్ కలెక్టర్, కలెక్టర్, సీసీఎల్ఏ స్థాయిల్లో పరిష్కరించడానికి అవకాశం కల్పించామన్నారు. రైతు బంధు కోసం ఆనాటి ప్రభుత్వం 2020ధరణి చట్టం తీసుకువచ్చి భూమి కొనుక్కొని ఆ భూమి రిజిస్ట్రేషన్ చేస్తే మరికొన్ని డబ్బులు ఖర్చు చేసి మీరందరూ ఆన్‌లైన్‌లో అప్లై చేసుకుంటే తప్పకుండా వాళ్లకి పట్టా ఇస్తామని ఆనాటి ప్రభుత్వం ప్రజలను మోసం చేసింది కానీ దరఖాస్తు చేసుకున్న 9 లక్షల 26 వేల మంది రైతులు దరఖాస్తులకు ఎటువంటి పరిష్కారం చూపలేదు అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 5,లక్షల 45 వేల దరఖాస్తులను పరిష్కారం చేసామని అన్నారు . భూ సమస్యల కోసం రైతులు అధికారుల చుట్టూ తిరగనవసరం లేకుండా తాసిల్దార్‌లు ప్రతి గ్రామంలో రెవెన్యూ సభలు నిర్వహించడం ద్వారా దరఖాస్తులను సేకరించి వాటిని పరిష్కరిస్తామన్నారు. రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టుగా నాలుగు మండలాల్లో వచ్చిన దరఖాస్తులను జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవం నాటికి పరిష్కారాలు చూపుతామన్నారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా మే2 నుండి హైదరాబాద్ మినహా మిగిలిన 28 జిల్లాల్లో ఒక్కో మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని వచ్చిన దరఖాస్తులను ఆగస్టు 15 నాటికి పరిష్కరిస్తామన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సుజాతనగర్ మండలంను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. గిరిజన ప్రాంతంలో 170 చట్టం వలన తరతరాలుగా కొన్ని ఇబ్బందులు ఉన్నమాట వాస్తవం అన్నారు. గిరిజన ప్రాంతంలో భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. పోయే కొద్ది రోజుల్లోనే ఆ కమిటీ గిరిజన ప్రాంతాల్లో భూ సమస్యల శాశ్వత పరిష్కారం చూపుతుందన్నారు. అశ్వరావుపేట నియోజకవర్గంలో 911, 152 సర్వే నెంబర్లు లో ఇబ్బందులు ఉన్నాయని గత రివ్యూ మీటింగ్ లో స్థానిక శాసనసభ్యులు తమ దృష్టికి తీసుకొచ్చారని, వాటిని పరిష్కరించామని, అవి త్వరలోనే ప్రజలకు అందుతాయని మంత్రి తెలిపారు. గతంలో భూ సర్వే చేయాలంటే మూడు నుంచి నాలుగు నెలలు పట్టేదని, రైతులకు ఇబ్బంది తప్పకుండా రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ట్రైనింగ్ ఇచ్చిన ప్రైవేట్ లైసెన్సు గల సర్వేయర్‌లను తీసుకుని అతి త్వరలోనే రాష్ట్రంలో భూ సర్వే చేపడతామన్నారు. గత ప్రభుత్వం వారి స్వప్రయోజన కోసం వీఆర్ఏ, వీఆర్వో వ్యవస్థను రద్దు చేసిందని, వారిలో అర్హులైన వారిని ఎంపిక చేసి రాష్ట్రవ్యాప్తంగా 10956 రెవెన్యూ గ్రామాలలో ఈ ఇందిరమ్మ ప్రభుత్వం రైతులకు అందుబాటులో ఉండే విధంగా రెవెన్యూ అధికారులను నియమిస్తుందని అన్నారు. ఒక చట్టాన్ని చేస్తే ప్రభుత్వం ఆ రాష్ట్రంలోనే ఉండే ప్రజలు ఆ చట్టాన్ని చూసి ఆనందపడి సంతోషించాలని, ఆ విధంగా ప్రజలు మెచ్చే, నచ్చే చట్టం భూభారతి అన్నారు. ధరణి లాంటి చట్టాల వల్ల ఏ పాపము పుణ్యమో తెలియని సామాన్య రైతన్నలకు కొద్దికొద్దిగా భూములు ఉన్న రైతులు ఎంతో అభద్రత కలిగి నిద్రలేని రాత్రులు ఎన్ని కష్టాలు అనుభవించారు ప్రత్యక్షంగా ఇక్కడ ఉన్న రైతులే చెప్పారు అన్నారు. ఈనాటి ప్రభుత్వం రూపొందించిన భూభారతి చట్టం ద్వారా రైతులందరికీ పూర్తి భద్రత కల్పిస్తున్నామన్నారు.ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఫ్రీ కరెంట్, 500 కే సిలిండర్, తో పాటు నిరుద్యోగులకు ఉపాధి కల్పనలో భాగంగా జూన్ 2న 50 వేల నుండి 4 లక్షల వరకు రుణ సహాయం కల్పించడం ఉందన్నారు. పెద్దవాడు మాత్రమే తినే సన్నబియ్యాన్ని పేదవాడు కు చెరువు చేసే విధంగా సన్న బియ్యం కార్యక్రమం చేపట్టమన్నారు. పేదోడి సొంతింటి కల నెరవేర్చే విధంగా ఇందిరమ్మ ఇండ్లు పథకం చేపట్టమన్నారు. దీనిలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గానికి 3500 ఇల్లు పేదలలో బహు పేదవారికి మంజూరు చేశామన్నారు. 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించటమే ఈ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం రూ. 8.39 లక్షల కోట్లు అప్పు మిగిలించినప్పటికీ, ఆర్థిక ఇబ్బందులు ఎన్ని తలెత్తిన సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్ ఐపిఎస్, అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్, ఆర్డీవో మధు, హౌసింగ్ పిడి శంకర్, మున్సిపల్ కమిషనర్ సుజాత, తహశీల్దార్ కృష్ణప్రసాద్ సంబంధిత అధికారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## యాక్సిడెంట్ కేసులో వ్యక్తికి జరిమానా






**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్) –** యాక్సిడెంట్ కేసులో వ్యక్తికి జరిమానా విధిస్తూ కొత్తగూడెం రెండవ అదనపు జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కె. సాయిశ్రీ సోమవారం తీర్పు చెప్పారు. చుంచుపల్లి మండలం ఆల్వా తండా కు చెందిన తేజావత్ కావ్య తన భర్త విజయ్, తండ్రి బాలు హౌసింగ్ బోర్డు లో ఆటో కొరకు వేచి ఉండగా కొత్తగూడెం వైపు నుండి జూలూరుపాడు వెళ్ళుటకు ప్యాసింజర్ ఆటో టిఎస్ జీరో ఫోర్ యు ఏ 1984 ఎక్కి బృందావనం దగ్గరకు వెళ్లేసరికి ఆటో ముందు ప్రయాణంలో మూడు కార్లు ఒకరి ముందు ఒకరు బ్రేక్ వేసుకొని ఢీకొనడం జరిగినది. తన భర్త ప్రయాణిస్తున్న ఆటో డ్రైవరు చుంచుపల్లికి చెందిన భూక్య రమేష్, అతివేగంగా అజాగ్రత్తగా నడుపుతూ వెనుకవైపున ఉన్న టీఎస్ జీరో ఫోర్ ఈ జెడ్ 2348 గల కారణం ఢీకొనగా అట్టి ఆటోపల్టి కొట్టినదని,తన భర్త విజయ్ కు తీవ్ర గాయాలు, ఇతరులకు చింతలపూడి రత్నమ్మ, చింతలపూడి నాగేశ్వరరావు, మూడు భావ్ సింగ్ గాయాలైనవని తెలిసినది.. తన భర్తను 108 ఆటోలో గవర్నమెంట్ ప్రభుత్వ ఆసుపత్రికి కొత్తగూడెం తీసుకెళ్లగా ప్రధమ చికిత్స అనంతరము ఖమ్మం తీసుకెళ్లి చుండగా హౌసింగ్ బోర్డు వరకు వెళ్లేసరికి చనిపోయాడని అప్పటి కొత్తగూడెం వన్ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ ఎస్.జితేందర్ కు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు అనంతరం కోర్టులో ఆటో డ్రైవర్ భూక్య రమేష్ పై ఛార్జ్ షీట్ దాఖలు చేశాడు. కోర్టులో 8 మంది సాక్షులను విచారించిన అనంతరము భూకా రమేష్ పై నేరం రుజువు కాగా, అతనికి రూ 10,500 ల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ ను బి. విశ్వశాంతి నిర్వహించారు. ఎన్ వీరబాబు, కోర్టు పిసి. ( కోర్టు డ్యూటీ ఆఫీసర్)బి రామకృష్ణ లు సహకరించారు,

## రైతులను ఇబ్బందులు పెట్టొద్దు...



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్** : కొనుగోలు కేంద్రాలకు వచ్చిన నాణ్యమైన ధాన్యాన్ని పారదర్శకంగా కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ పెనుబల్లి మండలంలో పర్యటించారు. రామచంద్రరావు బంజర్ గ్రామంలోని దుర్గా గ్రామ సమాఖ్య ఐకేపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రం ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సేకరించిన ధాన్యం లారీలకు లోడ్ చేసే ప్రక్రియ రిజిష్టర్లు నమోదు, ధాన్యం తేమశాతం, గన్నీ బ్యాగుల లెక్కలను పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఏలాంటి ఇబ్బంది కలుగకుండా చూడాలని, ప్రతి కొనుగోలు కేంద్రంలో బోర్డు ఏర్పాటు చేసి ఇప్పటి వరకు టార్పాలిన్ పట్టాలు, గన్నీ బ్యాగులు ఎన్ని ఉన్నాయో స్పష్టమైన వివరాలు ప్రదర్శించాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రంలో ఉన్న రైతులతో కలెక్టర్ ముచ్చటించారు. తాలు లేకుండా, తేమ సరిగా వచ్చిన ధాన్యాన్ని రైతులు తీసుకువస్తే ఒక కిలో కూడా తరుగు లేకుండా పూర్తి ధర అందిస్తామని తెలిపారు. ఇప్పటివరకు ఎంత ధాన్యం వచ్చింది, ఎంత మొత్తాన్ని మిల్లులకు పంపించారో అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ధాన్యం నిల్వలు సమయానికి మిల్లులకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. రైతులకు అవరోధాలు లేకుండా, నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం తరలింపు సమయంలో కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీ సమస్యలు రాకుండా ముందస్తుగా ప్లానింగ్ చేసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రవాణా సమస్య తలెత్తకుండా చూడాలని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డేటా ఎంట్రీ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల తహసీల్దార్ గంటా ప్రతాప్ రెడ్డి, ఎంపీఓ ఉపేంద్రయ్య, వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు నరేష్, ఏపీఓ జ్యోతి ప్రసన్న, రైతులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్



**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్) –** జూన్ 9 నుండి 14వ తేదీ వరకు చెక్ బౌన్స్ కేసుల పరిష్కారం కొరకు ప్రత్యేక లోక్ అదాలత్‌ను నిర్వహించడం జరుగుతుందని సోమవారం దమ్మపేట కోర్ట్‌లో న్యాయవాదులతో సమావేశంను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం.రాజేందర్ నిర్వహించారు. ఈ లోక్ అదాలత్ లో బ్యాంకు వారు, చిన్న చిన్న ఆర్థిక సంస్థలు, ప్రతివాదులు అందరు వారి సంబంధిత కోర్టులకు వెళ్లి రాజీ కొరకు ప్రయత్నం చేసి త్వరితగతిన కేసులను పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో దమ్మపేట మేజిస్ట్రేట్ భవాని, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, దమ్మపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సతీష్, న్యాయవాదులు, పోలీస్ వారు పాల్గొన్నారు.

## కొత్త వ్యక్తులు గ్రామంలోకి ప్రవేశిస్తే వెంటనే సమాచారం అందించండి

### ఇల్లందు డిఎస్పీ చంద్రభాను





**ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** గ్రామంలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు ప్రవేశిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించాలని ఇల్లందు డిఎస్పీ చంద్రభాను కోరారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు ఆళ్లపల్లి పోలీసులు సోమవారం పోలీస్ స్టేషన్ పరిధిలోని గొత్తి కోయ గ్రామమైన బూప్రాయి గ్రామంలో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రామ్ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పీ చంద్రభాను పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆ గ్రామస్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో డిఎస్పీ మాట్లాడుతూ ఎలాంటి సమస్యలు ఉన్నా పోలీస్‌శాఖ తరపున ఆ సమస్యలను సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేసారు. జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ ప్రజలకు విద్య, వైద్యం, రవాణా వంటి సౌకర్యాలను అందించడంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఎల్లవేళలా ముందుంటారని, ఇతర శాఖల అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. దురలవాట్లకు దూరంగా ఉంటూ గ్రామంలోని యువత మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి సీఐ సురేష్, ఆళ్ళపల్లి ఎస్సై సోమేశ్వర్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణి పాఠశాలలో ఫ్రీ స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసులు ప్రారంభం



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు ఏరియా జి.యం. వి.కృష్ణయ్య ఆదేశాల మేరకు సింగరేణి కాలరీస్ ఎయిడెడ్ హై స్కూల్లో ఫ్రీ స్పోకెన్ ఇంగ్లీష్ క్లాసులను పాఠశాల కరస్పాండెంట్ జి. సుధాకర్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు ఈనెల 28 నుండి జూన్ 6 వరకు కొనసాగుతాయని, 7,8,9వ తరగతుల విద్యార్థులకు, ఇంటర్మీడియట్ విద్యార్థిని, విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు జరుగుతున్నాయని తెలిపారు. మొదటి రోజు 60 మంది విద్యార్థులు హాజరయ్యారని, ఈ అవకాశాన్ని విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం బి శ్రీనివాస్ రావు, అడ్మినిస్ట్రేటివ్ ఇంచార్జ్ బి. శ్రీనివాస్ రావు ఇతర స్టాఫ్ మెంబర్స్ పాల్గొన్నారు. ఈ స్పోకెన్ ఇంగ్లీష్ క్యాంపుకు అనుమతి ఇచ్చిన సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ కు సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ జి శ్రీనివాస్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఐఎన్‌టియుసి నేత మహబూబ్ పెళ్లిరోజు వేడుకలు



**ఇల్లందు, సూర్య(మేజర్ న్యూస్)–** ఐఎన్ టియుసి జాతీయ కార్యదర్శి, ఇల్లందు ఏరియా మాజీ ఉపాధ్యక్షులు మహమ్మద్ మహబూబ్ పెళ్లి రోజు వేడుకలను ఆయన నివాస గృహం స్టేషన్ బస్తిలో ఆదివారం రాత్రి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కేక్ ను కట్ చేసి ఐఎన్‌టియుసి నాయకులు ఎండి అన్వర్, రవి నాయక్, కుటుంబ సభ్యులు తదితరులు హాజరై మహబూబ్ దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## రజతోత్సవ సభను విజయవంతం చేసిన పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు

### ఉద్యమ నేత దిండిగల రాజేందర్



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** హనుమకొండ జిల్లా ఎలకతుర్తి లో ఆదివారం జరిగిన భారత రాష్ట్ర సమితి (బి ఆర్ఎస్) రజతోత్సవ సభను విజయవంతం చేసిన ఇల్లందు నియోజకవర్గ పార్టీ శ్రేణులకు తెలంగాణ ఉద్యమ నేత, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగల రాజేందర్ ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర పార్టీ పిలుపునందుకొని స్వచ్ఛందంగా సభకు తరలివెళ్లి తిరుగు ప్రయాణంలో సురక్షితంగా ఇండ్లకు చేరిన గులాబీ శ్రేణులను రాజేందర్ అభినందించారు.

## దివ్యాంగులకు వికలాంగ కాలనీ మంజూరు చేయాలి

### మహమ్మద్ ముజాహిద్, బనాతి మోజేష్





**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్) –** దివ్యాంగులకు పట్టణంలో వికలాంగుల కాలనీ ని మంజూరు చేయాలని నూతనంగా ఇల్లందు వికలాంగుల పట్టణ, మండల అధ్యక్షుడుగా ఎన్నికైన మహమ్మద్ ముజాహిద్, డాక్టర్ దళిత విమోచన సమితి రాష్ట్ర కార్యదర్శి బనాతి మోజేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. సాజన్ ఇల్లందు మండల టౌన్ దివ్యంగుల సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశంలో అధ్యక్షుడుగా మహమ్మద్ ముజాహిద్ ఎన్నిక కాగ ఉపాధ్యక్షుడుగా మందన వెంకన్న, కార్యదర్శిగా రాజు,ప్రధాన కార్యదర్శిగా నరసయ్య, మహిళా సెక్రటరీగా కుంజా హైమావతిని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వికలాంగుల కాలనీ కోసం ఏ విధంగా కృషి చేయాలి, యూడి ఐడి కార్డ్స్ ఎలా ఇప్పించాలి,బస్సు,ట్రైన్ పాస్ ఇప్పించడం, కొత్త పెన్షన్ ఇప్పించడం తదితర సమస్యల పైన చర్చించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో వికలాంగులు నరసన్న, అన్వేష్ ,వల్లంరాజు, ఖాదర్బాయ్, అస్లాం ,ఎంపిటిసి నాని తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటియుసి తోనే హక్కుల సాధన






### ఎన్నికల హామీలు నేరవేరుస్తాం

### డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్

**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** ఏఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యునియన్ ఆధ్వర్యంలో కొయగూడెం ఓసి లో సోమవారం గేట్ మీటింగ్ నిర్వహించారు. తొలుత కాశ్మీర్ పహల్గాం జిల్లాలో ఉగ్రవాదులు జరిపిన దాడులకు అసువులు బాసిన అమరులకు రెండు నిమిషాలు మౌనం వహించి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో యూనియన్ కార్యక్రమాలకు ఆకర్షితులైన ముగ్గురు జనరల్ మజ్దూర్లు యూనియన్ లొ చేరారు. వారికి నాయకులు పార్టీ కండువాలు కప్పి యూనియన్ లోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా కేంద్ర కమిటీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్లు మాట్లాడుతూ సింగరేణి గుర్తింపు సంఘ ఎన్నికల సందర్భంగా కార్మికులకు ఇచ్చిన హామీలను నేరవేర్చే దిశగా యునియన్ పనిచేస్తుందని, ఈమధ్య కాలంలో డైరెక్టర్, చైర్మన్ స్థాయిలో జరిగిన సమావేశంలో పెట్టిన డిమాండ్లు వారి దృష్టికి తీసుకెళ్లగ వాటిని పరిష్కరిస్తూ నేడు జనరల్ మజ్దూర్లను జనరల్ అసిస్టెంట్ లుగా మార్చి ఉత్తర్వులు జారీచేసారని తెలిపారు. సింగరేణిలొ మొట్టమొదటి సారిగా 1998లొ ఏఐటియుసి గుర్తింపు సంఘంగా ఎన్నికైనప్పుడు సింగరేణి కార్మికుల పిల్లలకు మెరిటి స్కాలర్ షిప్ పథకాన్ని ప్రవేశ పెట్టించడం జరిగిందని అప్పుడు కేవలం 2000 లొపు ర్యాంక్ సాధించిన ఉద్యోగుల పిల్లలకు మాత్రమే దీనిని వర్తించే విధంగా ఉండేదని, యూనియన్ పోరాట ఫలితంగా రూ 6వేలు స్కాలర్ షిప్ ఇచ్చారని, అదేవిధంగా 2010 లొ సవరిస్తూ రూ 10 వేలుగా ఇస్తున్నారన్నారు. ఏఐటియుసి విన్నపం మేరకు 2వేల ర్యాంక్ నుంచి 8వెల ర్యాంక్ వరకు పెంచి 10వేల నుంచి16 వేలకు పెంచడం జరిగిందని దానిని యాజమాన్యం ఉత్తర్వులు జారీచేసిందని వారు అన్నారు.కొయగూడెం ఓసిలొ పనిచేస్తున్న కార్మికులకు అనేక టైమ్ రెటేడ్ ప్రమోషన్లు ఇప్పిచ్చిన ఘనత ఏఐటియుసిదని, బస్సు సౌకర్యం, మెరుగైన క్యాంటీన్ సౌకర్యం కల్పించడం జరిగిందని అది కేవలం ఏఐటియుసి వల్లనే వచ్చాయని వారు అన్నారు. ఈమధ్య కాలంలో వచ్చిన ఉత్తర్వులు తామే సాదించామని తమ ప్రభుత్వం ఇచ్చిందని కల్లబొల్లి మాటలను మాట్లుడుతున్న ప్రాతినిధ్య సంఘం తప్పుడు ప్రచారాలు చేయడం సరికాదని హితవు పలికారు. ఈ సమావేశంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు దాసరి రాజారాం, బ్రాంచ్ సహయ కార్యదర్శి కొంగర వేంకటేశ్వర్లు, ఫిట్ సహయ కార్యదర్శి బానొత్ బాలాజీ, షిఫ్ట్ ఇంచార్జిలు జిఏ శ్రీనివాస్ ,సామల శ్రీనివాస్, షబ్బీర్, కనకరాజు, బాలుకుమార్, హరిలాల్, సంపత్, ఇర్పా వెంకటేష్, వెంకటనర్సయ్య,శ్యామ్ సుందర్, శ్రీనివాస్, ఉమామహేశ్వరరావు, రాజ్ కుమార్, షేక్ వలి, తదితరులు పాల్గొన్నారు.

## నభూతో.. నభవిష్యత్‌ల.. బిఆర్ఎస్ రజతోత్సవ సభ

### నా రాజకీయ జీవితంలో ఇలాంటి సభ చూడలేదు

### విజయవంతం చేసిన ప్రజలకు కృతజ్ఞతలు

### మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరావు



**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)–** భారత దేశ చరిత్ర లోనే కనివిని ఎరుగని రీతిలో బిఆర్ఎస్ రజతోత్సవ సభ జరిగిందని మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరావు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఆదివారం వరంగల్ లోని ఎలకతుర్తి లో జరిగిన సభ తన నలబై ఏళ్ళ రాజకీయ జీవితంలో ఎన్నడూ చూడలేదన్నారు. నభూతో న భవిష్యత్ అన్న రీతిలో ప్రజలు స్వచ్ఛందంగా లక్షలాదిగా తరలి వచ్చారని, ఉద్యమ నేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు ప్రజలు బ్రహ్మరథం పట్టారన్నారు. తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీకి తిరుగులేదు వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ బీజేపీ పార్టీలని బొంద పెట్టడం ఖాయమన్నారు.కొత్తగూడెం నియోజక వర్గం నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావడం హర్షణీయమని, తన పై ఎంతో నమ్మకం, విశ్వాసం తో సభకు వచ్చిన ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని తెలిపారు.నియోజకవర్గంలో ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటానని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని నిర్బంధాలు చేసినా బయటపడేది లేదన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, వర్కింగ్ కే టి ఆర్ నేతృత్వంలో కష్టపడి పని చేసి కొత్తగూడెం నియోజక వర్గంలో పార్టీని పునర్వైభవం దిశగా తీసుకు వస్తామని ధీమా వ్యక్తం చేసారు.వరంగల్ సభను పూర్తి స్థాయిలో విజయవంతం చేసేందుకు సహకరించిన కొత్తగూడెం గులాబీ శ్రేణులకు, ప్రజలకు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేసారు.

## ఉమ్మడి సోమల గూడెం గ్రామ పంచాయతీకి సేవ పేటిక అందజేత



**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని కేశవపురం గ్రామ వాస్తవ్యులు స్వర్గీయ ఆంగోతు వాల్యా జ్ఞాపకార్థం ఉమ్మడి సోమల గూడెం గ్రామపంచాయతీ కార్యాలయమునకు శవపేటికను వారి సతీమణి ఆంగోత్ హచ్చి, వారి కుమారులు ఆంగోత్ రమేష్, నరేష్, సురేష్ వారి కుటుంబ సభ్యులు మండల పంచాయతీ అధికారి బొగ్గ నారాయణ సమక్షంలో సోమవారం వితరణ చేసారు. ఈ శవపేటికను పాల్వంచ మండలంలోని ఉమ్మడి సోమల గూడెం గ్రామపంచాయతీ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు మోకాల కృష్ణవేణి , గుగులోత్ రవికుమార్, సంఘ ప్రవీణ్. షేక్ సైహెద్ బాబా, అచ్చ శ్రీనివాసరావు సమక్షంలో దానం చేయడం జరిగినది. గ్రామ పంచాయతీకి దానం చేసినందుకు వారి కుటుంబ సభ్యులకు పాల్వంచ మండల పంచాయతీ అధికారి తరపున కృతజ్ఞతలు తెలియజేసారు.

## త్వరలో ప్రారంభోత్సవానికి సిద్ధమవుతున్న మోక్ష వెంకటేశ్వర స్వామి దేవాలయం

**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)–** పాల్వంచ పట్టణ పరిధిలోని గుడిపాడు లో వేంచేసియున్న శ్రీ మోక్ష వెంకటేశ్వర స్వామి కాకతీయుల కాలం నాటి దేవాలయం త్వరలో పునః నిర్మాణమై ప్రారంభానికి సిద్ధమవుతోంది. పాల్వంచకు చెందిన ప్రముఖ వ్యక్తి శ్యామల గోపాలం ఎడ్యుకేషన్ ట్రస్ట్ చైర్మన్ నల్ల సురేష్ రెడ్డి దాదాపు కోటి రూపాయల పైన వెచ్చించి ఆలయ నిర్మాణానికి పూనుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం మిగిలిన ఆలయ నిర్మాణ పనులను అల్లా సురేష్ రెడ్డి తదితర మిత్రు లు తిలకించి పూర్తి చేయాల్సిన పనులను సమీక్షించారు.



# 100 పడకల ఆసుపత్రిని ప్రారంభించిన మంత్రి పొంగులేటి




**అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)–** మండల కేంద్రం అశ్వారావుపేటలో నూతనంగా నిర్మించి 100 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేసిన భవన సముదాయాలను తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారా, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సోమవారం ప్రారంభించారు. తెలంగాణ వైద్య సేవలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ తెలంగాణ ప్రభుత్వం అశ్వారావుపేట వైద్యశాలను 100 పడకల ఏరియా ఆసుపత్రిగా రూపొందించింది. ఈ క్రమంలో భవన సముదాయాలను ప్రారంభించిన పొంగులేటి ప్రతీ పేదవానికి మెరుగైన వైద్యం ఉచితంగా అందించడమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ ప్రాంత ప్రజలను మెరుగైన సౌకర్యాలు, వైద్య సేవలు ఈ ఆసుపత్రి ద్వారా అందనున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్‌వి పాటిల్, స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, ఎస్పీ రోహిత్ రాజు, వైద్యశాల సూపరింటెండెంట్ రాధా రుక్మిణి, కాంగ్రెస్ నాయకులు, మండల అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఇందిరమ్మ నమూనా గృహాన్ని ప్రారంభించిన పొంగులేటి

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచారా, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మండల కేంద్రం అశ్వారావుపేటలో ఇందిరమ్మ నమూనా గృహాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. పేదవారికి సొంతింటి కలను సాకారం చేస్తూ రాష్ట్ర ప్రబుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా మండల కేంద్రాల్లో నమూనా గృహాలను నిర్మించింది. ఈ నేపధ్యంలో మంత్రి పొంగులేటి నమూనా గృహాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, కలెక్టర్ జితేష్‌వి పాటిల్, కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్, ఎఎంసి చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

# సినీ నటుడు బాలకృష్ణకు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)–** ఢిల్లీలో పద్మభూషణ్ అవార్డును అందుకున్న చలనచిత్ర కథానాయకుడు, హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణకు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పూల బొకే ను అందించి ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ క్రమంలోనే ఆయనతోపాటు అవార్డు అందుకున్న ఇతర సభ్యులను ఆయన అభినందించారు.

# మేడేను జయప్రదం చేయాలి

### ఐఎఫ్టియు విస్తృత ప్రచారం



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా 139వ మేడేను వాడవాడన నిర్వహించాలని ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కొక్కు సారంగపాణి,రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎండి.రాసుద్దీన్,ఇల్లెందు ఏరియా కమిటీ కార్యదర్శి నరాటి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు రావూరి ఉపేందర్ రావు పిలుపునిచ్చారు. సోమవారం ఇల్లెందు మండల పరిధిలోని ముకుందపురం ఏరియాలో గ్రామపంచాయతీ, హమాలి,టైల్స్ ఫ్యాక్టరీలలో బొజ్జయిగూడెంలో బిఒసి కార్మికుల వద్ద పోస్టర్లను ఆవిష్కరించి, కరపత్రాలను పంచి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.ఈ ప్రచారంలో వారు పాల్గొని మాట్లాడారు. హమాలీలకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ రంగ పరిశ్రమల అమ్మకాలను నిలిపివేయాలని, కనీస వేతనం నెలకు రూ 26వేలు ఇవ్వాలని, గ్రామపంచాయతీ కార్మికులందరిని పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సైదులు,గంగారపు కోటయ్య,తొండల సర్వయ్య, ఆర్కే, సురేష్,నరేష్, పూనెం లక్ష్మణ్, దొంతగాని బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక ఏర్పాటు చేయాలి






### రోడ్డు ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలి

### దమ్మపేట పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్..

**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ ) –** కోడి పందాలు, బెట్టింగు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ దమ్మపేట పోలీస్ స్టేషన్ ను సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడి పట్టు పడిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ క్రమంలోనే అంతర్రాష్ట్ర దొంగల ముఠాల కదలికలపై నిఘాపెంచి దొంగతనాలు కట్టడికి కృషి చేయాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో అధికంగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి ఆ ప్రాంతంలో నివారణ చర్యలను చేపట్టాలని ఆయన సూచించారు. ఈ దిశలోనే పెండింగులో ఉన్న కేసులను సత్వరమే పరిష్కారానికి ప్రతి ఒక్క అధికారి కృషి చేయాలని అన్నారు. ఈ దిశలోనే పోలీస్ స్టేషన్ లో పనిచేసే అధికారులు, సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సైబర్ నేరగాళ్లు చేస్తున్న మోసాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించేలా ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టాలని ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ విస్తృత స్థాయిలో సైబర్ నేరాల గురించి ప్రజలకు అవగాహన కలిగించాలని సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట సీఐ నాగరాజు,స్థానిక ఎస్సై సాయి కిషోర్ రెడ్డి, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# తండ్రిపై తనయుడి దాడి.. చికిత్స పొందుతూ మృతి



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–** తండ్రి పై తనయుడి దాడిలో చికిత్స పొందుతూ తండ్రి మృతి చెందిన సంఘటన మండలంలో ఆదివారం జరిగింది . గుండాల సీఐ రవీందర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈనెల 21 తేదీన మండల పరిధిలోని తూరుబాకా గ్రామం లోని ఈసం బోతయ్య (56) ను అతని చిన్న కుమారుడు ఈ స్వామి ఆస్తి వివాదంలో గొడవ పడుతూ తలపై కర్రతో కొట్టాడు. దీంతో బోతయ్య స్పృహతప్పి పడిపోయాడు. కుటుంబ సభ్యులు 108 వాహనంలో గుండాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో ఖమ్మం మమత హాస్పిటల్ కు తరలించి చికిత్స అందిస్తున్న తరుణంలో ఆదివారం సాయంత్రం మృతి చెందాడు. మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలలో పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు. ఈసం స్వామి మద్యానికి బానిసై తరచు ఆస్తి విషయంలో తండ్రితో తరచుగా గొడవపడేవాడు. ఈ క్రమంలో ఈ సంఘటన జరిగిందని తెలిపారు.

# ప్రభుత్వం వేతనాల పెంపుకై వెంటనే చర్యలు తీసుకోవాలి



**ఇల్లందు టౌన్,సూర్య(మేజర్‌న్యూస్)–** కాంగ్రెస్ ప్రభుత్వం వేతనాల పెంపుకై వెంటనే చర్యలు తీసుకోవాలని, కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచేదాకా పోరాటం ఆగదని జేఏసీ నాయకులు షేక్ యాకుబ్ షావలి రామ్ సింగ్ రఘు పాయం వెంకన్న అన్నారు.ఈనెల 30న హెడ్ ఆఫీస్ ముందు జరిగే దీక్ష, మహాధర్నాను జయప్రదం చేయాలని, సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో కాంట్రాక్టు కార్మికుల మస్టర్ అడ్డా వద్ద సోమవారం కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ మేడే ఒకటినా కార్మికుల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్మికుల జీతాలపై పెంపు ప్రకటన చేయాలని కోరారు. ఈనెల 30న కాంట్రాక్టు కార్మికుల ఒకరోజు నిరసన దీక్ష, మహా ధర్నా ద్వారా ఈ రాష్ట్ర ప్రభుత్వంపై సింగరేణి యాజమాన్యంపై ఒత్తిడి పెంచుతామన్నారు. సింగరేణి యాజమాన్యం కాంట్రాక్ట్ కార్మికుల శ్రమను దోచుకుంటుం దన్నారు. కోల్ ఇండియా ఒప్పందాలు సైతం అమలు చేయకుండా కాంట్రాక్ట్ కార్మికులను వెట్టిచాకిరికీ గురిచేస్తుందని తెలిపారు. గత సమ్మె సందర్భంగా సింగరేణి యాజమాన్యం లేబర్ కమిషనర్ సమక్షంలో చేసుకున్న అగ్రిమెంటు సైతం అమలు చేయడం లేదని,ఈ స్థితిలో సింగరేణి వ్యాప్తంగా మళ్లీ పోరాటం చేయాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నిర్ణయించిందని తెలిపారు. దానిలో భాగంగా జరిగే నిరసన దీక్ష మహాధర్నాలో సింగరేణి వ్యాప్తంగా అన్ని విభాగాల కాంట్రాక్టు కార్మికులంతా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# గుండాల ఎస్సైగా సైదా రాహుఫ్ బాధ్యతల స్వీకరణ



**గుండాల, సూర్య (మేజర న్యూస్) –** గుండాల నూతన ఎస్సైగా సైదా రాహుఫ్ స్థానిక పోలీస్ స్టేషన్లో సోమవారం బాద్యతలను స్వీకరించారు. గతంలో ఇక్కడ విధులు నిర్వర్తించిన రాజమౌళి కొత్తగూడెం బదీలీ పై వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలపై ఫ్రెండ్లీ పోలీస్ విధానాన్ని కొనసాగిస్తామన్నారు. శాంతి భద్రతల విషయంలో ప్రజల సహాకారంతో ముందుకు వెళ్తామని అన్నారు. అసాంఘిక కార్యక్రమాలను ఉపేక్షించేది లేదని అన్నారు. ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని లైసెన్స్, వాహన ధృవపత్రాలు కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనం నడిపితే చర్యలు తప్పవని అన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని, అధిక వేగంతో వాహనాలు నడిపి సర్కస్ ఫీట్లు చేసే వారిపై కఠినంగా వ్యవహరిస్తామని, గంజాయి, గుట్కా పై ఉక్కుపాదం మోపుతామని హెచ్చరించారు.

### భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సమ్మర్ రైఫిల్ షూటింగ్ క్యాంప్




**లక్ష్మీదేవిపల్లి, సూర్య(మేజర్ న్యూస్) –** మండలపరిధి లోని శ్రీ రామచంద్ర ఆర్ట్స్ అండ్ సైన్స్ గవర్నమెంట్ కళాశాల ప్రాంగణంలో గల జిల్లా ఇండోర్ రైఫిల్ షూటింగ్ ట్రైనింగ్ సెంటర్లో సమ్మర్ రైఫిల్ షూటింగ్ క్యాంప్ ప్రారంభం కానుంది. తెలంగాణ రైఫిల్ అసోసియేషన్ ఆమోదంతో, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైఫిల్ షూటింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మే 5 నుంచి మే 15 వరకు ఈ క్యాంప్ నిర్వహించబడుతుంది. 12 సంవత్సరాల నుంచి 21 సంవత్సరాల వయసు గల యువత ఈ శిక్షణలో పాల్గొనవచ్చు. జిల్లా యువజన, క్రీడల కార్యాలయం పర్యవేక్షణలో ఈ క్యాంప్ జరుగనున్నట్లు జనరల్ సెక్రటరీ మొహమ్మద్ అబ్దుల్ నబీ తెలిపారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారి పరందామ రెడ్డి కోరారు.

# కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలి- ఐద్వా




**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

సత్తుపల్లి స్థానిక అఖిల భారత ప్రజా తంత్ర మహిళా సంఘం ఐద్వా ఆధ్వ ర్యంలో కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని కట్టెలపొ యతో, వంట చేసి నిరసన తెలియ జేశారు, ఈ కార్యక్రమం సందర్భంగా మహిళా సంఘం సత్తుపల్లి పట్టణ అధ్యక్షురాలు పాకలపాటి ఝాన్సీ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం గ్యాస్ ధరలను పెంచడానికి దారుణం అన్నారు. పేద ,మధ్య తరగతి కుటుంబాలపై భారం మోపే విధంగా వ్యవహరిస్తున్న తీరును తీవ్రంగా వ్యతిరేకించారు. సామాన్యులపై భారాలు వేస్తూ కార్పొరేట్ శక్తులకు రాయితీలు ఇస్తూ పేదల పై భారం అవుతున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. క్రూడ్ ఆయిల్ ధరలు తక్కువగా ఉన్నప్పటికీ గ్యాస్, పెట్రోల్ ధరలు పెంచడం దారుణమైన అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభావతి, రాజ్యలక్ష్మి నాగరత్నం ,షర్మిల ,బేగం సాబేర, లక్ష్మి ,జయశ్రీ ఖాదర్ బి, సమీనా ,మునిబ, రజియాబి, బియాన్ బి, తదితరులు పాల్గొన్నారు.

# జయప్రదం చేయండి



**సూర్య ప్రతినిధి ఖమ్మం**

ఖమ్మం నగరంలో రాష్ట్ర వ్యవసాయశాకా మంత్రి తుమ్మల నాగేశ్వర్రావు సూచన మేరకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్స్ పంపిణీ కార్యక్రమం కలదులి, నేడు 29-04-2025 17 డివిజన్ శ్రీనివాస్ నగర్ మెయిన్ రోడ్డు సత్య సాయిబాబా గుడి ఆర్చి దగ్గర ఉదయం 10 గంటలకు ప్రారంభం అవుతుంది , 31డివిజన్ 10:45 నిమిషాలకు 33 డివిజన్ 11:00, గంటలకు,34 డివిజన్ 11:15 నిమిషాలకు, 47డివిజన్ 11:30 నిమిషాలకు, ముగుస్తుంది కార్యక్రమంలో నగరపాలక సంస్థ మే యర్ పునుకొల్లు నీరజలి పాల్గొని చెక్కులు పంపిణీ చేస్తారని యర్రం బాలగంగాధర్ తిలక్ తెలిపారు.లబ్ధిదారుల ఇంటి దగ్గరికి వచ్చి చెక్కులు పంపిణీ చేయడం జరుగుతుంది స్వీకరించేందుకు సకాలంలో ఇంటి దగ్గర ఉండవలసిందిగా విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సకాల ంలో కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేయాల్సిందిగ కోరారు



# మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ ట్రైయల్ రన్

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

సూర్య ప్రజలకు ఖమ్మం మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను సందర్శించి,ఈ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా రఘునాథపాలెం మండలంలోని భూములు సస్యశ్యామలం అవుతాయని మంచుకోండ లిఫ్ట్ ఇరిగేషన్ రూపకర్త వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు కి రుణపడి ఉంటారని తెలిపిన రాష్ట్ర నాయకులు సాధు రమేష్ రెడ్డి గుత్త వెంకటేశ్వర్లు ,మందడపు తిరుమల రావు ,ఆత్మ చైర్మన్ దీరిశాల చిన్న వెంకటేశ్వర్లు , మంచుకొండ సొసైటీ చైర్మన్ తాత రఘురాం తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# ప్రజలకు మౌళిక వసతుల కల్పనకు కేంద్ర ప్రభుత్వ నిధులు వినియోగం.....

## -పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి

## -ఖమ్మం జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ సమావేశం నిర్వహించి కేంద్ర ప్రభుత్వ పథకాలపై సమీక్షించిన ఎంపి, జిల్లా కలెక్టర్









**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ప్రజలకు మౌళిక వసతుల కల్పనకు కేంద్ర ప్రభుత్వ నిధులు సంపూర్ణంగా వినియోగించుకోవాలని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, వైరా శాసన సభ్యులు మాలోతు రాందాస్ నాయక్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు.సమావేశానికి ముందు కాశ్మీర్ లోని పహల్గామ్ లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ చనిపోయిన వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ ఖమ్మం దిశ సమావేశంలో రెండు నిమిషాల పాటు మౌనం పాటించి, నివాళులు అర్పించారు.దిశ సమావేశంలో ప్రస్తుతం వారి శాఖల పరిధిలో అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాలపై జిల్లా సంక్షేమ అధికారి, జీఎం పరిశ్రమలు, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి, జిల్లా విద్యాశాఖ, మున్సిపల్ కమీషనర్ లు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, పీ.డీ. జాతీయ రహదారుల శాఖ అధికారులు నివేదికలు వివరించారు. సమీక్ష లో పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులపై సమగ్రంగా సమాచారం అందిస్తే ఫాలో అప్ చేయడం జరుగుతుందని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలు, బాలింతలు, 6 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు పౌష్టికాహారం అందించాలని అన్నారు. పి.ఎం.ఈ.జి.పి, ఇతర పథకాల క్రింద బడుగు, బలహీన వర్గాల ప్రజలకు లాభం చేకూర్చాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో నూతన రంగాలలో పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. జిల్లాలో ఉన్న ప్రైవేట్ ఆసుపత్రులతో సమావేశం నిర్వహించి వాటి మురుగు నీటి నిర్వహణ పై రివ్యూ నిర్వహించాలని అన్నారు. పట్టణంలో జరిగే అభివృద్ధి పనుల గురించి ఎప్పటికప్పుడు స్థానిక ప్రజా ప్రతినిధులకు సమాచారం అందించాలని తెలిపారు. వైద్య శాఖ పరిధిలో ఇబ్బందులపై రిపోర్ట్ అందించాలని ఎంపీ తెలిపారు. జిల్లాలో ఎక్కడ అదనపు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అవసరం ఉన్నది, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ అవసరమో ప్రతిపాదనలు అందించాలని తెలిపారు. కేంద్ర పథకాల నుంచి వచ్చే నిధులను మరింత సమర్థవంతంగా వినియోగించు కునేందుకు అవసరమైన రిపోర్టులను అధికారులు అందించాలని అన్నారు. ప్రజా ప్రతినిదులు లేవనెత్తిన సందేహాలను నివృత్తి చేయాలని ఎంపి అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఆడపిల్లలు పుడితే పండుగ వాతావరణంలో వేడుకలు నిర్వహించే దిశగా జిల్లా యంత్రాంగం తరుపున స్వీట్ బాక్స్ తో వెళ్ళి సదరు కుటుంబ సభ్యులను అభినందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయం, ఖమ్మం నగరంలో షాపింగ్ మాల్స్ లలో దివ్యాంగులకు అనుకూలంగా ఉండేలా ర్యాంప్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం, ఇతర పథకాలపై విస్తృతంగా యువతకు, మహిళలకు అవగాహన కల్పించాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా మహిళల కోసం ఇందిర మహిళ శక్తి, ప్రత్యేక పరిశ్రమలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను సంయుక్తంగా వినియోగించు కుంటూ వ్యాపార యూనిట్ల స్థాపనకు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. పి.ఎం.ఈ.జి.పి, ఇతర పథకాలలో వచ్చిన దరఖాస్తులను సకాలంలో పరిశీలించి అర్హులకు యూనిట్ మంజూరు చేయాలని, బ్యాంకుల దగ్గర అధికంగా పెండింగ్ ఉండకుండా చూడాలని అన్నారు. మనం ఎటువంటి దరఖాస్తులను తిరస్కరించినా తగిన కారణాలు తెలియజేయాలని అన్నారు. ప్రతి గ్రామంలో పి.ఎం.ఈ.జి.పి, కేంద్ర పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతి గ్రామం నుంచి దరఖాస్తులు స్వీకరించి స్క్రూటినీ చేయించాలని అన్నారు. రేషన్ షాపులకు అవసరమైన మేర సన్న బియ్యం స్టాక్ తమ దగ్గర ఉందని, ప్రతి నెలా ఎం.ఎల్.ఎస్. పాయింట్ నుంచి రేషన్ షాప్ లకు తరలించాలని అన్నారు. ప్రతి రేషన్ షాపు ఒకటో తేదీ నుంచి సన్న బియ్యం రేషన్ పంపిణీ చేయాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో ప్రత్యేకంగా పిల్లలకు ఆంగ్ల భాష పరిజ్ఞానం



పెరగాలని 64 వి కేన్ లర్న్ ఇంగ్లీష్ ల్యాబ్స్ ప్రారంభించామని అన్నారు. పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలనే లక్ష్యంతో 50 కిచెన్ గార్డెన్ లను ఏర్పాటు చేసినట్లు అన్నారు. ఖమ్మం జిల్లాలో అంధులకు ప్రత్యేక పాఠశాల ఏర్పాటుకు కృషి చేయాలని కలెక్టర్, ఎంపిని కోరారు. జిల్లాలో ఉన్న 20 భవిత సెంటర్లకు దివ్యాంగులను రవాణా చేసేందుకు కూడా ఏదైనా సహాకారం అందించాలని కలెక్టర్ కోరారు.మహిళా సంఘాల ద్వారా కలెక్టరేట్, బస్టాండ్ వంటి జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాలలో స్త్రీ టీ స్టాల్ ఏర్పాటు చేశామని, అదేవిధంగా తహసిల్దార్ కార్యాలయాల వద్ద మహిళా సంఘాలతో జిరాక్స్ షాపుల ఏర్పాటు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. మహిళా సంఘాలు ఉత్పత్తి చేసే పదార్థాలకు బ్రాండింగ్, మార్కెటింగ్ కల్పించేందుకు మహిళా మార్ట్ ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించి అవసరమైన భూసేకరణ పూర్తి చేశామని అన్నారు. సమీక్ష లో లివైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ తనికెళ్ళ నుండి కొణిజర్ల, పల్లిపాడు, వైరా మీదుగా రోడ్డు వైడ్నింగ్, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని కోరారు. ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తున్నందున అవసరమైన చోట అదనపు రేషన్ షాపులను ఏర్పాటు చేయాలని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల క్రింద మంజూరు చేసిన పనులను పాఠశాలలు పునః ప్రారంభ సమయం కంటే ముందు పూర్తి చేయాలని అన్నారు. సింగరేణి మండలంలో గాంధీపురం కేంద్రంగా అదనపు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు. వైరా ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. జిల్లాలో ప్రజల సంక్షేమ కోసం గ్రౌండ్ చేసిన వివిధ పథకాలకు కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులను పూర్తి స్థాయిలో తెప్పించుకునేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిఆర్డీవో సన్యాసయ్య, జెడ్పీ సిఇఓ దీక్షా రైనా, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని విమర్శించే స్థాయి కే.సి.ఆర్‌కు లేదు

## -కే.సి.ఆర్ మాటలు ఆడలేక మద్దెల దరువు అన్న చందంగా ఉంది

## విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్

ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):

కాంగ్రెస్ పార్టీనీ విమర్శించే స్థాయి కే.సి.ఆర్ కు లేదని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సంజీవ్ రెడ్డి భవన్-ఖమ్మం నందు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన విలేఖరుల సమావేశం లోజిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం నగర అధ్యక్షులు మహ్మద్ జావేద్,కార్పొరేటర్ కమర్తపు మురళీ, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య లు మాట్లాడుతూ,కేసీఆర్ మాటలలో పస లేదు అని ,గాలి మాటలు జోరుగా మాట్లాడుతున్నారని,ఆడలేక మద్దెల దరువు చందంగా ఉందని,కాంగ్రెస్ పార్టీని గాని కాంగ్రెస్ పార్టీ నాయకులను గానీ విమర్శించే స్థాయి కే సి.ఆర్ కాదని విమర్శించారు మిగులు బడ్జెట్తో రాష్ట్రాన్ని అప్పజెప్పితే మీ పార్టీ 10 ఏళ్లలో రాష్ట్రాన్ని విధ్వంసకాండగా నిధులు దుర్వినియోగం చేసి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారన్నారు.మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పిస్తే అలాంటి మంచి కార్యక్రమాన్ని హేళన చేసి మాట్లాడతారా.. మహిళలు జుట్లు జుట్లు పట్టుకొని కొట్టుకుంటున్నారు అంటే నీకు మహిళల పట్ల ఏమాత్రం గౌరవ ఉందో ఈ సభలో అర్థం అవుతుందన్నారు. ఆర్థిక శాఖ గురించి మాట్లాడుతున్న మీరు ఆనాడు ఈ ప్రభుత్వంలో ఆర్థిక శాఖను నిర్వీర్యం చేసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసింది మీరు కాదా అని విమర్శించారు.తెలంగాణ రాష్ట్ర ప్రజలు పదేళ్ల దొర పాలనను అంతమొందించి ప్రజా ప్రతినిధి ప్రభుత్వాన్ని తెచ్చుకుంటే ఈనాడు మీరు సభ పెట్టి కల్లబొల్లి మాటలు చెప్తూ నమ్మడానికి ఎవరూ సిద్ధంగా లేరు అని అన్నారు ,అదేవిధంగా రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళు ,,200 యూనిట్లు ఉచిత విద్యుత్,పేదలకు సన్నబియ్యం, రాబోవు రోజుల్లో యువతకు రుణ సౌకర్యం,60 వేల ఉద్యోగాల భర్తీ, ఈ జిల్లా వాసి



విద్యుత్ శాఖ మంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు ఈ సంవత్సరం మార్చి 15 నాటికి 18 వేల మెగావాట్ల విద్యుత్ వినియోగం జరిగినదని రాబోయే 2035 నాటికి పెరిగే డిమాండ్ కు అనుగుణంగా ఒరిస్సా రాష్ట్ర ప్రభుత్వంతో నైని బొగ్గు గనుల ఒప్పందం,హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వంతో హైడ్రోపవర్ ప్రాజెక్ట్ ఒప్పందం,రాజస్థాన్ ప్రభుత్వంతో సోలార్ విద్యుత్ ఒప్పందం లాంటి పథకాలతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా బడుగు బలహీన వర్గాల ప్రజలకు రైతులకు, అన్నివర్గాల ప్రజలకు అండగా ఉంటూ ప్రజాస్వామ్య పద్ధతిలో పరిపాలిస్తున్న దని,దేశంలో అత్యధిక ధనిక పార్టీ బీజేపీ అని తర్వాత ప్రాంతీయ పార్టీ బి ఆర్ ఎస్ కు అత్యధిక ధనిక పార్టీ అని వారికి ఆ నిధులు ఏ విధంగా వచ్చాయో ప్రజలకు తెలుసని,రజతోత్సవ సభ కార్పొరేట్ కంపెనీ గేట్ టూ గేదర్ పార్టీని తలపిస్తున్నదని అన్నారు, ఈ జిల్లా మాజీ మంత్రి, జిల్లా బి ఆర్ ఎస్ అధ్యక్షులు, మాజీ శాసన సభ సభ్యులు అనేక ప్రేలాపనలు పలుకుతున్నారని, వారు విమర్శలు మాని ప్రజాస్వామ్య యుతంగా పరిపాలిస్తున్న పాలిస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి మంచి సలహా సూచనలు ఇవ్వాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు పి సి సి సభ్యులు, జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా, ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్యనారాయణ, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్ది వీరారెడ్డి,యాస శ్రీశైలం, రజీ భాయ్,ఎన్ ఎస్ యు ఐ నాయకులు ఖైజర్, యశ్వంత్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# చదువుల సరస్వతికి సన్మానం

## -స్టేట్ 1 ర్యాంక్ సాధించిన రష్మిత

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....



చదువుల సరస్వతిని ఘనంగా సన్మానించారు. ఇటీవల విడుదలైన ఇంటర్మీడి యట్ ఫలితాల్లో ముత్త గూడెం గ్రామానికి చెందిన ఇందూరి సత్యనారాయణ చారి కుమార్తె ఇందుకూరి రష్మిత ఎంపిసి విభాగంలో 996/1000 మార్కులు సాధించి తెలంగాణ స్టేట్ టాపర్ గా నిలిచింది. ఈ సందర్భంగా ఇంగ్లీష్ రిసోర్స్ పర్సన్, రచయిత యం.రాంప్రదీప్ సోమవారం ఆమె స్వగృహంలో శాలువా కప్పి అభినందనలు తెలిపారు. భవిష్యత్ లో ఆమె మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాక్షించారు.

# తూము సుశీలమ్మకు ఘన నివాళి

బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):



సీపిఐ సీనియర్ నాయకులు, అమరజీవి తూము ప్రకాశ రావు సతీమణి, రాయన్నపేట మాజీ సర్పంచ్, సిపిఐ నాయకురాలు తూము సుశీలమ్మ (85) అనారోగ్యంతో సోమవారం ఉదయం మృతి చెందారు. సీపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, బత్తినేని నాగప్రసాదరావు, కార్యవర్గ సభ్యులు సింగు నరసింహారావు, తాటి వెంకటేశ్వరావు, ఏనుగు వెంకటేశ్వరరావు, మందడపు రాణి, తోట రామాంజనేయులు, యంగల ఆనందరావు తదితరులు పార్టీ పతకాన్ని కప్పి, పూలమాలలతో ఘన నివాళులర్పించారు. సుశీలమ్మ సర్పంచ్ గా కొనసాగిన కాలంలో రాయన్నపేట గ్రామానికి విశిష్ట సేవలు అందించారు. నాటినుండి నేటి వరకు అందరికీ తలలో నాలుకలా మెదిలారు. వివిధ రాజకీయ పార్టీల ప్రముఖులు ఆమెకు నివాళు లర్పించగా...వారిలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పోతినేని సుదర్శన్, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాసిరెడ్డి రామనాధం, టిపిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లమల వెంకటేశ్వరావు, ప్రముఖ వైద్యులు పారుపల్లి గోర్కీ, ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరావులు ఉన్నారు. సుశీలమ్మ అంతిమయాత్రకు వివిధ రాజకీయ ప్రముఖులు, నాయకులు, ప్రజలు భారీగా తరలివచ్చారు.

# సిపిఐ పార్టీకి పూర్వ వైభవం తీసుకు వద్దాం

## - సిపిఐ నేతలు మొహమ్మద్ మౌలానా, దండి సురేష్

## - అట్టహాసంగా జలగం నగర్ వార్డు శాఖ మహాసభ

ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :



ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతూ సిపిఐకి పూర్వ వైభవం తీసుకువద్దామని ఆ పార్టీ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా, ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ అన్నారు. సోమవారం ఖమ్మం రూరల్ మండలం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని జలగం నగర్ లో అక్కడి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో వార్డు శాఖ మహాసభను అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో వారు మాట్లాడారు... గతంలో ఈ ప్రాంతం సిపిఐ పార్టీకి పెట్టని కోటగా నిలుస్తూ ప్రజల పక్షాన పోరాడి ందన్నారు. కార్పొరేట్ రాజకీయాలతో వన్నె తగ్గినప్పటికీ నిక్కార్సైన కామ్రేడ్స్ పార్టీకి రక్షణ కవచంలా ఉన్నారన్నారు. కావున నూతనంగా ఏర్పడిన మున్సిపాలిటీలో ఆ ఒరవడిని కొనసాగిస్తూ ప్రజలకు ఎర్ర జెండా సాక్షిగా అండగా నిలవాల్సిన బాధ్యత ఉందన్నారు.

కామ్రేడ్స్ ఐక్యమత్యంగా సంఘటితమై బలీయమైన శక్తిగా అవతరించాలని పిలుపుని చ్చారు. అనంతరం 16 మందితో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, శాఖ కార్యదర్శిగా రావూరి రామచంద్రయ్య, సహాయ కార్యదర్శిగా ఎన్ నాగేశ్వరరావు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో నాయకులు బానోతు గద్ద నాయక్, రావుల శ్రీనివాస్, దేవా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ రజతోత్సవ సభకు విచ్చేసిన బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు

## -తెలిపిన పెద్దతండా గ్రామశాఖ అధ్యక్షులు భానోత్ మోహన్ .

ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :





ఖమ్మం రూరల్ మండలం పెద్దతండా నుంచి భారీ ఎత్తున కార్యకర్తలు పార్టీ నాయకులు హాజరయ్యారు .

తెలంగాణ చరిత్రలో నిలిచిపోయే లా ఈ భారీ సభను పెద్ద తండా గ్రామ శాఖ అధ్యక్షులు బానోత్ మోహన్ మండల బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు విజయవంతం చేయడంలో భాగస్వాములైన పార్టీ నేతలకు కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి పేరు పేరునా కృతజ్ఞతలు.

# బి ఆర్ఎస్ పార్టీ రజితోత్సవ సభ సక్సెస్ చేసిన పార్టీ శ్రేణుకు ధన్యవాదాలు

ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :





సోమవారం ఖమ్మం లోని తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య, కొండబాల కోటేశ్వర రావు, మదన్ లాల్, మాజీ జిల్లా పరిషద్ చైర్మన్ లింగాల కమల్ రాజు, మాజీ డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం, ఖమ్మం రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, ఉద్యమకారులు %ం% అడ్వకేట్ బిచ్చాల తిరుమలరావు, కార్పొరేటర్ %ం% పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బూల్, ఉద్యమకారులు గుండ్లపల్లి శేషగిరిరావు, అశోక్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో ఎంపీ వద్దిరాజు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ ను విజయవంతం చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదములు తెలియజేసారు. కని వీని ఎరుగని రీతిలో సభ జరిగిందని ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు పెద్ద ఎత్తున సభకు హాజరైయారని వారు పేర్కొన్నారు. మొన్నటిదాకా నల్లబైరౌండు డిగ్రీలు దాటినా ఎండ తీవ్రత నిన్న తగ్గడంతో వాతావరణం కూడా సభకు సహకరించిందని హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రసంగం కోసం ఎందరో ఎదురు చూసారని ఈ ప్రసంగం లో అన్ని విషయాలను క్లిప్తంగా తెలియజేశారని పేర్కొన్నారు. రాబోయే రోజులో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని తెలియజేసారు.

# భూ భారతి చట్టం రైతులకు వరం-ఎమ్మెల్యే మట్టా

## - రైతులతో సమీక్షించి భూ భారతి చట్టం తెచ్చాం - ఎమ్ పీ రామసహాయం.

## - భూ భారతి చట్టం పై అవగాహన సదస్సు లో పాల్గొన్న ఏం పీ రామసహాయం , ఎమ్మెల్యే మట్ట, కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్.








**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
స్థానిక రాణి సెలబ్రేషన్స్ ఫంక్షన్ హాల్ లో 2025 భూ భారతి చట్టం పై అవగాహన సదస్సు నిర్వహించారు. రైతుల సంక్షేమాభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టం తీసుకువచ్చిందని, భూ వివాదాల సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం ఎంతగానో దోహదపడుతుందని, నూతన చట్టం భూ భారతి గురించి క్లుప్తంగా రైతులకు వివరించారు.ప్రజలకు ఎలాంటి భూ వివాదాలకు తావులేకుండా రైతులకు సంబంధించిన భూముల పై వారికి పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం పలు కొత్త అంశాలను పొందుపరుస్తూ నూతన ఆర్ ఓ ఆర్ తెచ్చిందన్నారు..ధరణి స్థానంలో కొత్తగా భూ భారతి చట్టం అమలు చేస్తున్నట్లు తెలిపారు.భూ భారతి 2025 చట్టంలో చాలా పకడ్బందీగా ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఎంపీ రామసహాయం రఘురామిరెడ్డి మాట్లాడుతూ ధరణి చట్టాన్ని పూర్తిగా తొలగించి 12 నెలల శ్రమించి ఏర్పాటు చేసిందే భూ భారతి అని భూ భారతి లో మొదటి సారి మ్యాపింగ్ సిస్టమ్ ఉంది అని బి ఆర్ ఎస్ చేపట్టిన ధరణి లో తప్పు జరిగితే కోర్టులో తప్పితే ఎక్కడా పరిష్కారం జరగవు కానీ ఇప్పుడు భూ భారతి లో అలాంటి సమస్యలు లేవు అనిరైతులతో సమీక్షించి భూ భారతి చట్టం తెచ్చాం అని ఈ చట్టం లో ఏమైనా సందేహాలు ఉంటే అధికారులను అడిగి తెలుసుకోండి అని అన్నారు.ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ మాట్లాడుతూ ....దొరల నియంతృత్వ పాలన రాత్రికి రాత్రే ప్రవేశపెట్టింది ధరణి అని ధరణి వలన ఎంతో మంది రైతుల ఉసురు పోసుకున్నారు అని ఏకపక్షంగా సాగిన చట్టం ధరణి అనివాటి ఫలితం వలనే ప్రతిపక్షం లో కూర్చున్నారు అని భూ భారతి చట్టం ఎంతో మంది మేధావులు,రైతులు,న్యాయవాద నిపుణులతో చర్చించి ప్రవేశపెట్టాం అని ఈ చట్టం వలన త్వరతగితిన పనులు పూర్తవుతాయి అని ఈ చట్టంలో ముఖ్యమైనది మ్యాప్ అని ఏమైనా అభ్యంతరాలు ఉంటే అప్పీల్ చేసుకుంటే తగు విచారణ చేసి న్యాయం చేస్తామని ఈ చట్టం వలన అందరికీ ఎంతో ఉపయోగం ఉంటుంది ఈ చట్టాన్ని ప్రవేశపెట్టినందుకు సీఎం రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియజేసినారు.ప్రభుత్వం ఆధార్ తరహాలో భవిష్యత్తులో భూమికి సంబంధించి సర్వే చేసి కొలతలు, హద్దుల వంటి సమగ్రమైన వివరాలతో తీసుకుని రాబోతుందని పేర్కొన్నారు. భూముల రికార్డుల్లో ఏదైనా తప్పులు జరిగి ఉంటే ఈ చట్టం ద్వారా సవరణకు అవకాశం కల్పిస్తారన్నారు. భూమి రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ కు ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఎకరాకు రూ.2500 మ్యూటేషన్ రుసుము ఉంటుందన్నారు.ప్రస్తుతం పెండింగ్ లో ఉన్న సాదా బైనామాల పరిష్కారం ఈ చట్టం ద్వారా వేగవంతం కావడంతో పాటు,వారసత్వ భూముల మ్యూటేషన్ను గడువులో పూర్తిచేయడం,హక్కుల సంక్రమణను అధికారికంగా నమోదు చేయడం ద్వారా వ్యవస్థ మరింత బలోపేతం,నిబద్ధతతో పని చేస్తుందని ఖమ్మం ఎంపీ, సత్తుపల్లి ఎమ్మెల్యే,ఖమ్మం కలెక్టర్ తెలిపారు. భూసమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ రైతులకు న్యాయబద్ధమైన మార్గం కల్పిస్తోందని తెలిపారు,ఇంటి స్థలాలు, ఆబాది, వ్యవసాయేతర భూములకు హక్కుల రికార్డులతో వ్యవస్థను సమగ్రంగా అభివృద్ధి చేయడంతో పాటు, భవిష్యత్తులో పేద రైతులకు ఉచిత న్యాయసహాయం అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణను శాస్త్రీయంగా చేస్తూనే, మోసపూరితంగా పొందిన ప్రభుత్వ భూముల పై పట్టాలను రద్దుచేసే అధికారం ఈ చట్టం ద్వారా కల్పించబడిందని, భూభారతి రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారంగా నిలుస్తోందని పేర్కొన్నారు. గ్రామాల్లో మండల వ్యవసాయాధికారుల సహకారంతో రైతు వేదికల వద్ద రెవెన్యూ సదస్సులు నిర్వహించి, ఈ చట్టం పై అవగాహన కార్యక్రమాలు చేపడతామని, భూసమస్యల పరిష్కారానికి ఎంతో వెసులుబాటు కల్పించే భూభారతి చట్టం పై అవగాహనను ఏర్పరచుకోవాలని, దీనిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయుకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ గారు, సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,కల్లూరు ఆర్డిఓ సత్తుపల్లి ఎంపీడీవో ,సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, సత్తుపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివ వేణు, పట్టణం, మండలం కాంగ్రెస్ పార్టీ నాయుకులు,గ్రామ నాయుకులు, కార్యకర్తలు,రైతులు, రెవున్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..

# ప్రజావాణి అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి.....

## -అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

## -ప్రజావాణిలో అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్ లు

**ఖమ్మం (సూర్య బ్యూరో):**







ప్రజావాణిలో వచ్చిన అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లు ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిచ్చి పరిష్కరించాలని అన్నారు. నేలకొండపల్లి మండలం గువ్వలగూడెం గ్రామానికి చెందిన ఎం. వేంకటేశ్వర్లు, ఆచార్లగూడెం గ్రామ రెవెన్యూ నందు ఉన్న సాయిలక్ష్మి పారా బాయిల్డ్ రైస్ ఇండస్ట్రీస్ నుంచి వస్తున్న కాలుష్యం వల్ల పంట నష్టం, ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని, ఆ రైస్ మిల్లుపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, అదనపు కలెక్టర్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఖమ్మం నగరం ముస్తాఫానగర్ కు చెందిన షేక్ సైదమ్మ తనకు వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. దాచాపురం గ్రామానికి చెందిన ఎం. రాజా ఇందిరమ్మ గృహ సమగ్ర సర్వేలో అక్రమాలు జరిగాయని, అనర్హులకు ఇండ్ల కేటాయింపు చేసి అర్హులకు అన్యాయం జరిగిందని తెలుపుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నగరానికి చెందిన ఎస్.కే. షాకీరబి తనకు కుటుంబ పోషణ కోసం రాజీవ్ వికాసం పథకం క్రింద క్యాంటీన్ ఏర్పాటుకు సహకరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, సంబంధిత అధికారులకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ ఏవో అరుణ, జిల్లా అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

# వర్షాకాలం లోపు మురుగు నీటి పైప్ లైన్ పనులు పూర్తి చేయాలి...

## -రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు

## -ఖమ్మం నగరంలో భూగర్భ డ్రైనేజీ పనులను పరిశీలించిన మంత్రి తుమ్మల





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఖమ్మం నగరంలో చేపట్టిన భూగర్భ డ్రైనేజీ పనులలో భాగంగా మురుగు నీటి పైప్ లైన్ పనులు రాబోయే వర్షాకాలం లోగా పూర్తిచేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.సోమవారం మంత్రి, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి స్థానిక బైపాస్ రోడ్ ను సందర్శించి అక్కడ జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ నిర్మాణ పనులను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ అమృత్ 2.0 పథకం క్రింద దాదాపు 189 కోట్ల 50 లక్షలతో చేపట్టిన భూగర్భ మురుగు నీటి పారుదల వ్యవస్థ పనులు నిర్మాణంలో ఉన్నాయని, ఈ పథకంలో బాగంగా ఖానాపురం ఊర చెరువు నుండి ధంసలాపురం చెరువు వరకు 9.6 కిలో మీటర్ ల మురుగు నీటి పైప్ లైన్ నిర్మించి, అంతర్గత పైప్ లైన్లను అనుసంధానం చేసి మురుగు నీటి శుద్ధి కేంద్రంకు తరలిస్తామని అన్నారు. ధంసలాపురం నందు 44 మిలియన్ లీటర్ ల సామర్థ్యం గల మురుగనీటి శుద్ధి కేంద్రం, పుట్టకోట నందు 9.5 మిలియన్ లీటర్ ల సామర్థ్యం గల మురుగునీటి శుద్ధి కేంద్రాలను నిర్మించి శుద్ధి చేస్తారన్నారు. వర్షా కాలం వచ్చే లోపు వర్షపు నీటి కాలువ పనులు పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. యు.జి.డి. పనులు ఎలా జరుగుతున్నాయి ఎంతవరకు వచ్చాయనే అంశాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. పనులు త్వరగా పూర్తి అవ్వడం కోసం రోజుకి అదనపు సిబ్బంది, జే.సి.బి. వాహనాలు ఉపయోగి ంచాలని అన్నారు. రోజుకి ఎన్ని మీటర్లు పని జరుగుతుంది అనేది అధికారులు అడిగి తెలుసుకుని, ఈ రెండు నెలల్లో సాధ్యవైనంత త్వరగా పనులు పూర్తి కావాలని, వర్షాకాలంలోపు పూర్తి అయ్యేలా కార్యాచరణ చేసి పనులు చేయాలని అన్నారు.యూ. జి.డి. పనుల పర్యవేక్షణకు మరోసారి వచ్చేసరికి ఎంత పనిచేశారు అనేది పరిశీలి స్తానని అప్పటి కల్లా వర్క్ లో ప్రోగ్రెస్ ఉండాలని పనులలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకుండా త్వరగా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం వైరా రోడ్ లోని యూజీడిని సందర్శించి ఎన్ని రోజులలో పనులు పూర్తి చేయగలుగుతాము అనే విషయమై పూర్తి నివేదిక తనకు ఇవ్వాలని అధికారులని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ ఎస్ఇ రంజిత్,అధికారులు,ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

# వరంగల్ బిఆర్ఎస్ రజితోత్సవ సభ సక్సెస్

**- కొత్తగూడెం నుంచి భారీగా తరలివచ్చిన అందరికీ అభినందనలు**

**- కొత్తగూడెం గడ్డ... బి ఆర్ఎస్ అడ్డ, - నిరూపించిన బిఆర్ఎస్ శ్రేణులు.**

**- బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేంద్రరావు.**



పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)- బిఆర్ఎస్ పార్టీ రజితోత్సవ బహిరంగ సభ విజయవంతం అయ్యేందుకు సహకరించిన నాయకులకు, ప్రజా ప్రతినిధులకు, కార్యకర్తలకు ఆ పార్టీ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేంద్రరావు సోమవారంఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. వనమా వెంకటేశ్వరరావు 40 సంవత్సరాలు కాలంగా కొత్తగూడెం నియో జకవర్గం నుండి నాలుగు సార్లు శాసనసభ్యులుగా, మంత్రిగా పదవులు నిర్వహించడమే కాకుండా నియోజకవర్గ పరిధిలోని అర్హులైన పేదవారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం జరిగిందన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో ప్రతి ఇంటితో ప్రత్యక్ష సంబంధం కలిగి ఉండటమే కాక, అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ మనల్ని పొందిన మహా వ్యక్తి అని కొనియాడారు.గత నాలుగు రోజులుగా బి ఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామ గ్రామాన పర్యటించి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్న బి ఆర్ఎస్ పార్టీ రజితోత్సవ మహాసభలకు హాజరుకావాలని పిలుపునివ్వడం జరిగిందన్నారు.భారత దేశ చరిత్ర లోనే కనివిని ఎరుగని రీతిలో సభ విజయవంత మయిందని పేర్కొన్నారు .తన నలబై ఏళ్ళ రాజ కీయ జీవితంలో ఇలాంటి సభ ను చూడలేదని, ప్రజలు స్వచ్ఛందంగా లక్షలాదిగా తరలి రావడం ఆనందంగా ఉంద న్నారు. ఉద్యమ నేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు ప్రజలు బ్రహ్మరథం పట్టారని, తెలంగాణలో బి ఆర్ ఎస్ పార్టీకి తిరుగులేదని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ బీజేపీ పార్టీలని బొంద పెట్టడం ఖాయమన్నారు. కొత్తగూడెం నియోజక వర్గం నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావడం హర్షణీ యమన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, వర్కింగ్ కే టి ఆర్ నేతృ త్వంలో కష్టపడి పని చేసి కొత్తగూడెం నియోజక వర్గంలో పార్టీని పునర్వై భవం దిశగా తీసుకు వస్తామని ధీమా వ్యక్తం చేసారు.వరంగల్ సభను పూర్తి స్థాయిలో విజయవంతం చేసేందుకు సహకరించిన కొత్తగూడెం గులాబీ శ్రేణులకు, ప్రజలకు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు.

# రైతు పండించిన ధాన్యం కొనుగోలు చేయుటకు సొసైటి సిద్ధం

**-సొసైటి చైర్మన్ మండె వీరహనుమంతరావు**




లక్ష్మీదేవిపల్లి, సూర్య(మేజర్ న్యూస్)- మండలపరిధిలోని అనిశెట్టి పల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటి చైర్మన్ మండె వీరహను మంతరావు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడతూ ప్రభుత్వం ఇస్తున్న క్వింటాకు రూ. 500 ల బోనస్ ను ప్రతి రైతుకు అందించటమే లక్ష్యంగా తమ సంఘ పరిధిలో మొత్తం 12 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్వహించటం జరుగుతుందని తెలిపారు.రైతు పండించిన ధాన్యం కొనుగోలు చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. రైతులు ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకోని ప్రభుత్వ మద్దతు ధర, బోనస్ పొందాలన్నారు. రైతులు తప్పని సరిగా ధాన్యం ను శుభ్రపరిచి, మంచి ధాన్యన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, అలాగే ధాన్యం తేమశాతం 17% వచ్చే వరకు ఆరబెట్టుకొని, ఏఈఓ వద్ద టోకెన్ తీసుకొని ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకొని రావాలన్నారు. ప్రతి రైతు నిబంధనలు పాటించాలని, రైతులకు సేవచేయుటకు తమ సంఘం సిద్దంగా ఉన్నమని తెలియజేసారు. రైతులు ఎవ్వరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, రైతు పండించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని తెలియజేసారు. ప్రభుత్వ మద్దతు ధర సన్నరకం ధాన్యం నకు ప్రతి క్వింటాకు రూ. 2320, అధనంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే బోనస్ రూ. 500/- లు , కామన్ రకం నకు ఒక క్వింటాకు రూ. 2300 లు ఉంటుందని, రైతులు సిబ్బందికి సహకారించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సొసైటి డైరెక్టర్ చంద్రగిరి శ్రీనివాస్ రావు, సంఘ సెక్రటరి పండ్ల సారయ్య, రైతులు ఇలాసాగరావు, వెంకటనర్సయ్య, సంగెం రాము, సంగెం భాస్కర్ రావు, జాల్లారావు శ్రీనివాస్ రావు, వెలిశాల రమేష్, కొనుగోలు కేంద్రం ఇన్ చార్జ్ వెలిశాల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో బిఆర్ఎస్ రజతోత్సవ సభ

**- సభను జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు**

**- ప్రతి కార్యకర్తలో నూతనోత్సాహం నింపిన సభ**

**-మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, టీబిజికేఎస్ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ**






కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)- చరిత్రలో కనీవిని ఎరుగని రీతిలో బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ బహిరంగ సభ విజయవంతం అయ్యిందనికొత్తగూడెం మున్సిపల్ మాజీ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి, టీబీజీకేఎస్ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రటరీ కాపు కృష్ణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. లక్షలాది మంది కార్యకర్తలు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ ను చూసేందుకు తరలివచ్చారని, సభ జయ ప్రద అయ్యేందుకు సహకరించిన నాయకులకు, ప్రజా ప్రతినిధులకు, కార్యకర్తలకు సభ విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. సభ ఏర్పాటు చేసుకునేందుకు వ్యవసాయ భూములు ఇచ్చిన ఎల్కతుర్తి గ్రామ రైతులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సభను విజయవంతం చేయడంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి వేలాది మంది కార్యకర్తలను సమాయత్తం చేసి అధిక సంఖ్యలో హాజరయ్యేలా ఎంపి వద్దిరాజు రవిచంద్ర, బిఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు విశేషంగా శ్రమించారని, వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. గత 16 నెలల పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏ మాత్రం ప్రజల ఆశలకు అనుగుణంగా పాలన సాగించలేదని, మళ్ళీ ఉద్యమ నాయకుడు, తెలంగాణ బాపు కేసీఆర్ పాలన కావాలని ముక్తకంఠంతో కోరుకుంటున్నారన్నారు. బిఆర్ఎస్ హయాంలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందని, కాంగ్రెస్ 420 హామీల్లో పట్టుమని మూడు కూడా అమలు చేయలేదన్నారు. చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయేలా బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకలు విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

# చింతల నాగేశ్వరరావు జ్ఞాపకార్థంగా చలివేంద్రం ఏర్పాటు



ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ : ఇటీవల మృతి చెందిన సిపిఐ పార్టీ సీనియర్ కార్యకర్త చింతల నాగేశ్వరరావు జ్ఞాపకార్థంగా అతని కుమారుడు ఏఐవైఎఫ్ సభ్యుడు చింతల ఉదయ్ ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్ లో చలివేంద్రాన్ని సోమవారం ఏర్పాటు చేశాడు. దీనిని అక్కడి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో శాఖ సెక్రెటరీ వెంపటి సురేందర్, శ్రేణులతో కలిసి రిబ్బన్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యుడు చెరుకుపల్లి భాస్కర్, మండల నాయకులు దండి రంగారావు, వెంపటి రాము, విజయ్ , ఏఐవైఎఫ్ సభ్యులు పానమాకుల కృపాకర్, పొన్నెకంటి అఖిల్, ఫణి తదితరులు పాల్గొన్నారు.

# మైనర్లకు బైక్ ఇస్తే పేరెంట్స్ పై కేసులు..

**-లైసెన్స్ లేకుండానే హై స్పీడ్ బైకులు నడుపుతూ పట్టుబడిన 31 మంది మైనర్లు...**

**-వారంలో 266 డ్రంకెన్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు**

**-ఈ ఏడాది మూడు నెలలలో 243 రోడ్డు ప్రమాదాలు ..84 మంది మృతి... 686 మందికి తీవ్రమైన గాయాలు**

**-పోలీస్ కమిషనర్ సునీల్ దత్**







ఖమ్మం (సూర్య బ్యూరో): రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగంగా ప్రత్యేక దృష్టి పెట్టిన జిల్లా పోలీసు యంత్రాంగం స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఏడు రోజుల్లో దాదాపు 31 మంది మైనర్ డ్రైవింగ్, 266 డ్రంకెన్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. డ్రైవింగ్ చేస్తూ పట్టుబడ్డ మైనర్లతో పాటు వారి తల్లిదండ్రులు, వెహికల్ ఓనర్లపై ఆయా పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేసి వాహనాలు సీజ్ చేసినట్లు తెలిపారు. స్కూళ్ళు, కాలేజీలకు సెలవులు ప్రకటించిన నేపథ్యంలో పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని పోలీస్ కమిషనర్ సూచించారు. మైనర్లకు ఎట్టి పరిస్థితుల్లోను వాహనాలు ఇవ్వొద్దని సూచించారు. మైనర్లు యాక్సిడెంట్ చేసి ఎదుటి వ్యక్తి చనిపోతే, అతడికి బైక్ ఇచ్చిన యజమానికి 3 ఏండ్ల జైలు శిక్ష, జరిమానా తప్పదని హెచ్చరించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వెహికల్స్ నడిపితే ఉపేక్షించే ప్రసక్తి లేదని, లైసెన్సు లేనివారికి వాహనాలు ఇవ్వవద్దని యజమానులకు సూచించారు. మైనర్లు బైకులు నడిపి దొరికితే న్యాయస్థానంలో శిక్ష /జరిమానా తప్పదని అన్నారు. మైనర్లకు వాహనాలిచ్చే తల్లిదండ్రులపై సైతం కేసులు నమోదు చేస్తామని,మైనర్లు డ్రైవింగ్ చేస్తే తల్లిదండ్రులు బాధ్యత వహించాల్సి వుంటుందని పెర్కొన్నారు. ముఖ్యంగా లక్షలు ఖర్చుచేసి కొనుగోలు చేస్తున్న యువత దానిని నడపడానికి అవసరమైన డ్రైవింగ్ లైసెన్స్ మాత్రం తీసుకోవడం లేదని, హై స్పీడుతో బైకులు నడుతున్న వారిలో మైనర్లే అధికం వున్నారని, ఉత్సాహంగా పరుగులు పెట్టే క్రమంలో యాక్సిడెంట్లకు కారణమవుతున్నారని, ఇలాంటి విషయాల్లో పిల్లలకు మంచిచెడు చెప్పాల్సిన భాధ్యత తల్లిదండ్రులపై వుందని అన్నారు. ఇటీవల రోడ్డు ప్రమాదాల్లో మరణాల సంఖ్య గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతుందని అన్నారు. ఈ ఏడాది మూడు నెలలలో 243 రోడ్డు ప్రమాదాలు జరిగితే ..84 మంది మృతి చెందారని,మరో 686 మందికి తీవ్రమైన గాయాలు అయ్యాయని పెర్కొన్నారు.

# జమ్ము కాశ్మీర్ మృతులకు సంతాపం తెలిపిన మహేష్ బాబు అభిమానులు



కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్ న్యూస్)- జమ్ము కాశ్మీర్ ప్రాంతానికి వెళ్ళిన పాకిస్తాన్ ముష్కరుడు దాడి చేయడం దురదృష్ట కరమని సినీ నటుడు మహేష్ బాబు అభిమానులు పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలో గల గాంధీ విగ్రహం వద్ద క్యాండిల్ ర్యాలీ నిర్వహించి మృతుల కుటుంబాలకు సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్స్ మహేష్ బాబు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొదుమూరి సురేష్ బాబు, కొత్తగూడెం పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు దారా నగేష్ ముఖ్య అతిధి గా పాల్గొన్నారు. కృష్ణమహేష్ బాబు ఫ్యాన్స్అసోసియేషన్ కమిటీ సభ్యులు భాస్కర్ నాయుడు, సోమయ్య చారి వల్లాల రమణ, నవీన్, ఉప్పల శ్రీనివాస్, కొయ్యడ నగేష్, వేమిశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అనాధ శరణాలయంను సజావుగ నడపండి

### జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్



అశ్వారావుపేట, సూర్య(మేజర్ న్యూస్)- అశ్వారావుపేట మండలం వినాయకపురం లో ఉన్న పిల్లల ఆశ్రమాన్ని సోమవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎం. రాజేందర్ సందర్శించారు. ఈ సందర్భంగ న్యాయమూర్తి పిల్లలకు అందిస్తున్న కనీస సౌకర్యాల గురించి ఆశ్రమ నిర్వాహకుడిని అడిగి తెలుసుకున్నారు. పిల్లల సంరక్షణ కష్టంగ ఉండడం వలన వచ్చిన పిల్లలకు సంరక్షణ, విద్య, ఆహారం తదితర అంశాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఈ సందర్భంగ తెలిపారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి రిజిస్టర్ లు ఆశ్రమం ఆవరణ, కిచెన్ రూమ్, స్టోర్ రూమ్, సౌచలయాలు ను పరిశీలించారు. ఆశ్రమంను సజావుగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కౌన్సిల్ పి.నిరంజన్ రావు, అశ్వారావుపేట ఎస్.ఐ రామూర్తి పాల్గొన్నారు.ం

# ఇండ్లు భూమిలేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి – సిపిఎం





చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్) - ఇండ్లు భూమిలేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు వెంటనే మంజూరు చేయాలని సిపిఎం మండల కన్వీనర్ పెద్దిన్ని వేణు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో అరులైన పేదలకి ఇందిరమ్మ ఇళ్లు, ఇవ్వాలని, నిజమైన అర్హులకు కాకుండా అనర్హులకు ఇళ్ళను కేటాయిస్తున్న ఇందిరమ్మ కమిటీలను ప్రభుత్వం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ చంద్రుగొండ గ్రామపంచాయతీ కార్యాలయం ఎదురుగా, అలాగే మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట ధర్నా నిరసన కార్యక్రమం చేసి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మండల పరిషత్ అభివృద్ధికారి బయ్యారపు అశోక్ కు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వేణు మాట్లాడుతూ నిజమైన లబ్ధిదారులు ఎంపికలో రాజకీయ జోక్యం లేకుండా ఒంటరి మహిళలు, వికలాంగులు, వితంతువులకు, నివాస గృహం లేని వారి నీ గుర్తించి ఇళ్ళు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. నిజమైన లబ్ధిదారులు అన్యాయం జరిగితే నివాస గృహాలు లేని లబ్ధిదారులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు బలారి రామిరెడ్డి, గాలి రామారావు, విప్పర్ల పెద్ద వెంకటేశ్వర్లు, రాయి రాజా, కాంతారావు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆక్యూపంక్చర్ థెరపీలో మరో ముందడుగు

### సుగుణారావు కి పలువురి అభినందనలు



కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్) - ఆక్యుపంచర్, అక్యూప్రెషర్ సైన్స్ ప్రాక్టీస్ లో, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రముఖ స్థానం సంపాదించుకున్న హీలర్. సుగుణ రావు మరో సర్టిఫికెట్ అందుకోవడంతో, ఆయనను పలువురు అభినందించారు. సికింద్రాబాద్లోని వెస్ట్ మారేడుపల్లి మహర్షి యోగ సెంటర్లో, ఆదివారం ప్రముఖ ఆక్యుపంచరిస్ట్, ట్రైనర్, డా.రవీందర్ రాజు ఆధ్వర్యంలోని స్వర్ణ ఆక్యుపంక్చర్, ఆక్యుప్రెస్సర్ , యోగ రీసెర్చ్ ఫౌండేషన్ నిర్వహించిన 'ఎక్స్ట్రా ఆర్డినరీ వెస్సెల్స్' (ఇ.ఒ.వి) కోర్సును పూర్తి చేసి సర్టిఫికెట్ అందుకున్న కొత్తగూడానికి చెందిన ప్రముఖ హీలర్ జి.సుగుణారావును పలువురి అభినందనలు అందుకున్నారు. అభినందించిన వారిలో ప్రముఖ ప్రకృతి కవి, కొత్తగూడెం ప్రకృతి ఆశ్రమ వ్యవస్థాపకులు జయరాజు, పర్యావరణవేత్త మొక్కల వెంకటయ్య, స్టెప్ తెలంగాణ మేనేజర్ డా. బత్తుల కృష్ణయ్య, మన్ కి బాత్ మొక్కలరాజశేఖర్, నవభూమి పత్రిక స్టేట్ బ్యూరో తుమ్మలపల్లి ప్రసాద్, సింగరేణి రిటైర్డ్ జిఎం శనగ వెంకటేశ్వర్లు, ఎజిఎం గోనె శ్రీకాంత్, ఖైరో ప్రాక్టర్ కమలరాణి, కృతి ఆశ్రమం సభ్యులు కెహెచ్ ప్రసాద్, డాక్టర్ వెంకట్, సాగర్, శంకర్,రామవరం పరిరక్షణ సమితి అధ్యక్షులు మొహమ్మద్ ముస్తఫా, అంబేద్కరిస్ట్ తుంపురు శివలు ఉన్నారు ఈ కోర్సు ద్వారా ఒరిజినల్ ఫీ, రెంటల్ ఎనర్జీ, కిడ్నీ ఎనర్జీ, మింగ్ మెన్, ఇన్ వెజిల్స్, యాంగ్ వెజిల్స్, లోయర్ బ్యాక్ పెయిన్, నీ డయగ్నోసిస్, ఫింగర్ డయాగ్నోసిస్, టోనిఫికేషన్స్, సెడేషన్స్ ల పై ట్రీట్మెంట్స్ పద్ధతులను నేర్చుకోవడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా అభినందనలు తెలిపిన అందరికీ సుగుణ రావు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఈనెల 30 న హెడ్ ఆఫీస్ వద్ద మహా ధర్నాను జయప్రదం చేయాలి

### సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు కార్మిక సంఘాల జేఏసీ నాయకుల పిలుపు

### పని ప్రాంతాల వద్ద విస్తృత ప్రచారం



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- సింగరేణి కాంట్రాక్టు కార్మికుల జీతాలు పెంచాలని కోలిండియా జీతాలు అమలు చేయాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘ రాష్ట్ర నాయకులు బి మధు, కరుణాకర్, యాకయ్య , గోపాలరావు , కందగట్ల సురేందర్ లు పిలుపునిచ్చారు. సోమవారం కార్పొరేట్ ఏరియా , రుద్రంపూర్, బంగ్లోవ్, రైటర్ బస్తి, సివిల్ సింగరేణి పని ప్రాంతాల వద్ద విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘ జెఎసి నాయకులు మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుండి జీతాల పెంపుదల కోసం దశల వారి పోరాటాలు చేస్తున్నామని జీతాల పెంపుదల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకొని సింగరేణి యాజమాన్యంతో మాట్లాడి సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల వేతనాలు త్వరలోనే పెంచుతామని సింగరేణి సీ అండ్ ఎం డి బలరాం నాయక్ యూనియన్ నాయకులకు హామీ ఇచ్చిన సంగతిని మరిచారన్నారు.కనీస వేతనాలు (ప్రభుత్వ ఉత్తర్వు) జి ఓ 22 అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు జీతాలు పెంచే విధంగా మేడే సందర్భంగా ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం ప్రకటన చేయాలని వారు డిమాండ్ చేశారు . మేడేలోపు జీతాలు పెంచకపోతే తదనంతరం అన్ని యూనియన్ల తో కలుపుకొని జెఎసి ఆధ్వర్యంలో పోరాటం ఉధృతంగా కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ నెల 30 తేదీన సింగరేణి హెడ్ ఆఫీస్ వద్ద సింగరేణి కాంటాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఉదయం నుండి సాయంత్రం వరకు నిరసన దీక్ష చేపట్టి మహా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ సింగరేణి కాంట్రాక్టు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు భూక్య రమేష్ జాటోత్ కృష్ణ, అనిల్ ,రవి,గుగులోత్ సక్రాం,సంజీవ్ ,శేఖర్ ,రాజేష్, పద్మ ,భాస్కర్ ,బన్ను బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# " మే డే"ను జయప్రదం చేయండి

### టియుసిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి యాకూబ్ షావలి



కొత్తగూడం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- కార్మిక హక్కుల అమలుకై 139 వ మేడే ను జయప్రదం చేయాలని, మే డే స్ఫూర్తితో పని గంటల పెంపుకు వ్యతిరేకంగా, నాలుగు లేబర్ కోడ్ ల రద్దుకై, లివింగ్ వేతనంకై, పోరాడాలని టియుసిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి యాకూబ్ షావలి కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. సోమవారం కొత్తగూడెం టియుసిఐ ఏరియా కమిటీ సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ ముందు తరాల కార్మిక వర్గం పోరాడి, రక్త తర్పణ చేసి 8 గంటల పని దినం, హక్కులు సౌకర్యాలు సాధిస్తే నేడు కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం కార్మికుల శ్రమను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టడానికి, ఈ దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి కంకణం కట్టుకున్నదని ఆరోపించారు. దానిలో భాగంగానే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చిందని, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతుందన్నారు. ఇలాంటి కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలంటే బలమైన కార్మిక, ప్రజా పోరాటాలే మార్గం అన్నారు. ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మే డే స్ఫూర్తితో కార్మిక వర్గం ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

### ఈనెల 30న జరిగే నిరసన దీక్ష ధర్నాలు జయప్రదం చేయండి

### సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ పిలుపు

సింగరేణిలో గత అనేక సంవత్సరాలు రెండు వివిధ రూపాల్లో వెదురు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచాలని డిమాండ్తో కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 30వ తేదీన హెడ్ ఆఫీస్ ముందు జరిగే నిరసన దీక్ష ధర్నాను కాంట్రాక్ట్ కార్మికుల అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కాంట్రాక్ట్ కార్మికులకు సందర్భంగా పిలుపునిచ్చారు వేతనాలు పెంచేంతవరకు పోరాటం ఆగదని వేద రూపాల్లో పోరాటాలు నిర్వహించాలని కార్మికులకు కోరారు. కార్మికుల వేతనాలు కార్మిక హక్కులు సాధించుకోవాలంటే ఉద్యమాలే ప్రధాన ఏజెండాగా ఉద్యమాలతో మాత్రమే సాధ్యమవుతుందని దానికి కార్మికులు సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీ యుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు వై గోపాల్ రావు. సహాయ కార్యదర్శి పెద్ద బోయిన సతీష్, జిల్లా నాయకులు ఏం రాజశేఖర్ ఎం చంద్రశేఖర్, ఏరియా నాయకులు కె.శంకర్, మరియా, కే జ్యోతి, వజ్రమ్మ, ధనవంతురావ్, సేవియా,తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com

మంగళవారం 29, ఏప్రిల్ 2025

# హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**139వ మేడేను జయప్రదం చేయండి**

**హమాలీ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు యాసారపు వెంకన్న**



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)-** హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఐఎఫ్టియు అనుబంధ హమాలీ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు యాసారపు వెంకన్న రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 139వ మేడేను జయప్రదం చేయాలని కోరుతూ ఐఎఫ్టియు జాతీయ కమిటీ ముద్రించిన గోడ పత్రికలను సోమవారం గుండాల మండల కేంద్రంలో హమాలీ ముఠాల వద్ద ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి ఏడు దశాబ్దాలు దాటిన నిత్యం బరువులు మోసే హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని విమర్శించారు. మేడే సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని 139వ మేడేలో కార్మికులు సంపూర్ణంగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. హమాలీ ఫెడరేషన్ మండల నాయకులు తాటి కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలోహమాలీ సంఘం జిల్లా నాయకులు గడ్డం నగేష్, మండల నాయకులు మెంతిని నగేష్, వానపాకుల చిరంజీవి, మోకాళ్ళ ఉపేందర్, బొమ్మెర్ల సమ్మయ్య, ఈసం శ్రావణ్ బాబు, జన్నారపు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ప్రాంతాల్లో 102 చెరువుల నిర్మాణం, పూడిక తొలగింపు





**నీటి బిందువు - జలసింధువు కార్యక్రమంలో భాగంగా సింగరేణి భారీ సన్నాహాలు**

**ఇప్పటికే 20 శాతం చెరువుల నిర్మాణాలు పూర్తి**

**కనీస చెరువు వైశాల్యం ఒక హెక్టారు ఉండేలా చర్యలు**

**సమీక్ష సమావేశంలో సంస్థ ఛైర్మన్, ఎండీ ఎన్.బలరామ్**

**సింగరేణి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జల వనరుల సంరక్షణ ఉద్యమం**

**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)-** సింగరేణి ప్రాంతంలో భూగర్భ జలాల పెంపుదల లక్ష్యంగా సంస్థ ఛైర్మన్ ఎన్.బలరామ్ "నీటి బిందువు జల సింధువు" పేరుతో ఈ నెల ప్రారంభించిన మినీ చెరువుల నిర్మాణం వేగవంతంగా సాగుతోంది. మే 15 నాటికి సింగరేణి వ్యాప్తంగా మొత్తం 12 ఏరియాల్లో 62 కొత్త చెరువుల నిర్మాణం, 40 చెరువుల్లో పూడిక తొలగింపు పూర్తి చేయాలని ఛైర్మన్ బలరామ్ ఆదేశించారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో సోమవారం సాయంత్రం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన అన్ని ఏరియాల జీఎంలకు, సంబంధిత పర్యావరణ, సివిల్ శాఖల అధికారులకు ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికి 20 శాతం పైగా పనులు పూర్తయ్యాయని, పనులను మరింత వేగిర పరుస్తూ మే 15 నాటికి మొత్తం చెరువుల నిర్మాణం పూర్తి చేయాలన్నారు. రానున్న వర్షాకాలంలో సింగరేణి నిర్మించిన ఈ చెరువుల్లో నీరు పుష్కలంగా చేరే విధంగా తగు సివిల్ పనులు పూర్తి చేయాలన్నారు. రక్షణ చర్యలుగా మినీ చెరువుల చుట్టూ కంచెలు ఏర్పాటు చేయాలని కూడా సూచించారు. సింగరేణి సమీప గ్రామాలలో భూగర్భ జలాలు పెంచడం కోసం తీసుకున్న ఈ బృహత్ కార్యక్రమాన్ని ప్రతి ఏరియా జీఎం ప్రత్యేక శ్రద్ధతో విజయవంతం చేయాలని సూచించారు. తొలుత 50 మినీ చెరువులు నిర్మించాలని భావించినప్పటికీ, గనుల ప్రాంతంలో ఉన్న అవకాశాలను పరిగణలోకి తీసుకొని వీటి సంఖ్యను 62 కు పెంచారు. అలాగే ఇప్పటికే ఉన్న 40 చెరువుల్లో నీటి సామర్థ్యం పెంపుదలకు పూడిక తొలగింపు పనులు చేపట్టాలని నిర్ణయించారు. సింగరేణిలో గతంలో కేవలం అక్కడక్కడ చెరువుల పూడికను కొన్ని ఏరియాలో తీసిన దాఖలాలు ఉన్నాయి కానీ ఈ విధంగా పెద్ద ఎత్తున చెరువుల నిర్మాణాన్ని చేపట్టడం గతంలో ఎన్నడూ జరగలేదు. ఈ చెరువుల నిర్మాణం సింగరేణి సమీప ప్రాంత భూగర్భ జలాల పెంపుదలకు ఎంతగానో ఉపయోగపడే అవకాశం ఉంది. ఏరియాల వారీగా సింగరేణి కొత్తగా చేపడుతున్న 62 మినీ చెరువుల వివరాలు. మందమర్రి లో 10 మినీ చెరువులు, కొత్తగూడెంలో 8, భూపాలపల్లిలో, రామగుండం-1లో, రామగుండం-2లో, ఇల్లందు, మణుగూరు, శ్రీరాంపూర్, బెల్లంపల్లి, సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రాలలో ఏరియాకు 5 మినీ చెరువుల చొప్పున, రామగుండం-3 ఏరియాలో 4 మినీ చెరువులను సింగరేణి యాజమాన్యం నిర్మిస్తోంది. సోమవారం నాటి సమీక్ష సమావేశం ఛైర్మన్, ఎండీ ఎన్.బలరామ్ తో పాటుకొత్తగూడెం కార్పోరేట్ నుండి డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్, పా కొప్పుల వెంకటేశ్వర్లు, హైదరాబాద్ కార్యాలయం నుంచి సింగరేణి అటవీ శాఖ అడ్వైజర్ మోహన్ పరిగిన్, పర్యావరణ శాఖ జనరల్ మేనేజర్ సైదులు, ఏరియాల నుండి అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లు, పర్యావరణ, అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం రూ 23వేలుగా నిర్ణయించాలి





**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)-** సింగరేణిలో పనిచేస్తున్న అన్ని విభాగాల కాంట్రాక్టు కార్మికులకు గౌరవహైకోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం రూ 23,275లు గా చెల్లించాలని సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సోమవారం రోజున రాష్ట్ర ప్రభుత్వ కనీస వేతనాల సలహా మండలి చైర్మన్, అసిస్టెంట్ లేబర్ కమిషనర్ లకు హైదరాబాద్ లోని లేబర్ కమిషనర్ కార్యాలయం వద్ద వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షు లు, కనీస వేతనాల సలహా మండలి సభ్యులు ఎండీ యూసుఫ్, సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎండి అక్బర్ ఆలీ లు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణిలో దాదాపు 30 వేల మంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారని వారికి నేటికీ కనీస వేతనాలు అందడం లేదన్నారు. గడచిన 10 సంవత్సరాలలో ఒక్కసారి కూడా కనీస వేతనాలు పెరుగక కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురయ్యారని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం కనీస వేతన సలహా మండలి ద్వారా గౌరవ హైకోర్టు తీర్పును అనుసరించి కనీస వేతనం అన్ స్కిల్డ్ కార్మికులకు రూ 23,275లుగా, సెమిస్కిల్డ్ కార్మికులకు రూ 27,934 లు , స్కిల్డ్ కార్మికులకు రూ 31,564 లుగా హైలీ స్కిల్డ్ కార్మికులకు రూ 35,664 లుగా నిర్ణయించి సింగరేణిలో అమలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, చట్టబద్ధంగా కాంట్రాక్టు కార్మికులకు రావలసిన లీవులు, సిక్కులు, పెయిడ్ హాలిడేస్ తదితర మౌలిక సౌకర్యాలు కల్పించాలని, సింగరేణి లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులతో పాటు వారి కుటుంబ సభ్యులందరికీ ఈఎస్ఐ అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సింగరేణి సంస్థ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న కాంట్రాక్టు కార్మికులందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని వారు ఈ సందర్భంగా కోరారు. కార్మికుల పర్వదినమైన మేడే సందర్భంగా మే 1 తేది నాటికి కనీస వేతనాలు పై విధంగా నిర్ణయించి కాంట్రాక్ట్ కార్మికులందరికీ మేడే కానుకగా రాష్ట్ర ప్రభుత్వం అందించాలని వారు ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సహాయ కార్యదర్శులు అఫ్రోజ్ ఖాన్, యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కే డబ్ల్యూ క్రిస్టోఫర్, కార్యవర్గ సభ్యులు దొడ్డిపట్ల రవీందర్ పాల్గొన్నారు.

# 33 కేవీ నూతన ఇంటర్ లింక్ లైన్‌ను ప్రారంభించిన జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)** మండలపరిధిలోని లింగాలపల్లి సబ్ స్టేషన్ నుండి గండుగులపల్లి సబ్ స్టేషన్ వరకు 33 కేవీ నూతన ఇంటర్ లింక్ లైన్‌ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ మహేందర్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ లైన్ అందుబాటులోకి రావడం వలన గండుగులపల్లి అన్ని సబ్ స్టేషన్ లకు ప్రత్యామ్నాయ పవర్ సప్లై అందుబాటులో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం లో కన్స్ట్రక్షన్ ఆపరేషన్ దివిజినల్ ఇంజనీర్ నందయ్య, ఏ.డి.ఈ వెంకట రత్నం, కన్స్ట్రక్షన్ ఏ.ఈ రాజేష్, ఏ.ఈ రమేష్ బాబు, రవి, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# బుచ్చిరెడ్డి మరణం తెలంగాణ సమాజానికి తీరని లోటు

**తెలంగాణ ఉద్యమ నాయకులు దిండిగల రాజేందర్**



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-** తెలంగాణ ఉద్యమ సహచరుడు ఇల్లందు నియోజకవర్గ బయ్యారం గ్రామ వాస్తవ్యులు రేంటాల బుచ్చిరెడ్డి ఆకస్మిక మృతి తెలంగాణ సమాజానికే తీరనిలోటని తెలంగాణ ఉద్యమ నాయకులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దిండిగల రాజేందర్ అన్నారు. ఆదివారం రాత్రి బయ్యారం గ్రామంలోని ఆయన నివాస గృహంలో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న రాజేందర్ అక్కడ వెళ్లి ఆయన పార్టీల దేహం పై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణా ఉద్యమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకునిగా క్రీయాశీల పాత్ర పోషించి తెలంగాణా రాష్ట్ర సాధన కోసం అలుపెరగని పోరాటం చేసిన బుచ్చిరెడ్డి మృతి మూలంగా తెలంగాణ తల్లి ఒక నికార్సైన ఉద్యమ కారుడిని కోల్పోయిందని భావిస్తూ, రాజేందర్ తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. అదేవిధంగా వారి ఆత్మకు శాంతి కలగాలని , కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు.

# ఉత్తరం ద్వారా అడిషనల్ కలెక్టర్‌కు ఫిర్యాదు

**సమాచారం ఇవ్వడంలో అలసత్వం ఎందుకు ??**

**(ఏఏఎస్) జిల్లా ఇంచార్జ్ బోడికల ప్రేమ్ దయాళ్**



**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)-** అధికారులు జవాబుదారీ తనం కోల్పోతున్నారు. ప్రజలకు సమాచారం ఇవ్వడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఉత్తరం ద్వారా అడిషనల్ కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా (ఎ ఎ ఎస్) ఆజాద్ అధికార్ సేన పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంచార్జ్ బోడికల ప్రేమ్ దయాళ్ మాట్లాడుతూ... ఓ కీలక విభాగం యొక్క సమాచారం కోసం పౌర సమాచార అధికారికి సహా చట్టం 2005 అనుసరించి ఫిబ్రవరి 18 వ తేదీన పోస్ట్ ద్వారా సెక్షన్ 6(1) ప్రకారం దరఖాస్తు చేసుకోగా సంబంధిత గడువులోగా సమాచారాన్ని ఇవ్వనందున, ఈనెల 09 వ తేదీన సెక్షన్ 19(1) ప్రకారం పోస్ట్ ద్వారా అప్పీలు చేయగా. అప్పిలేట్ ఆఫీసర్, (ఐ డి ఓ సి) నవభారత్ అను చిరునామాకు పంపగా కనీసం దరఖాస్తు కూడా పరిశీలించకుండా అదే పోస్టు పై ఇన్ సఫిసెంట్ అడ్రస్ అంటూ తిరిగి పోస్ట్ పంపడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు సమాచారం ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ సమాచారం దాచి పెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఇందులో భాగంగా ఆర్థిక నష్టంతో పాటు సమయం వృధా కలిగించినందున సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్ కు పోస్ట్ ద్వారా పిర్యాదు చేశారు.

# స్ఫూర్తి ఫౌండేషన్ పరిచయ కార్యక్రమం

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ ఏప్రిల్ 28 :**
పట్టణంలో గల అంబేద్కర్ నగర్లో స్ఫూర్తి ఫౌండేషన్ కార్యాలయం నందు సోమవారం జరిగిన లబ్ధిదారుల పరిచయ కార్యక్రమంలోముఖ్య అతిధిగా శిరీష ( యు ఎస్ ఏ) తండ్రి శివప్రసాద్ , గౌరవ అతిధిగా స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ శ్రీ ఉయ్యూరి శ్రీవ్యాల్ పాల్గొనడం జరిగింది. పరిచయ కార్యక్రమంలో శిరీష మాట్లాడుతూ ప్రతి మనిషిలో మానవత్వం, ఔదర్యం అనే కొన్ని విలువలు ఉండాలి, మనం పుట్టుకతో ఏమి తీసుకు రాలేదు వెళ్ళేటప్పుడు ఏమి తీసుకుపోలేము, ఎంత సంపాదించినా తినగలిగినంత మాత్రమే తింటాము, మిగిలిన దాన్ని ఆకలితో ఉన్నవారికి పెట్టాలి. నా అభిప్రాయం ప్రకారం మనం ఎంత సంపాదించాము అని కాదు సమాజానికి మనవంతు ఏం చేశాము అనేది ముఖ్యం అని ఆమే అన్నారు. అతి తక్కువ సమయంలో ఇంత మందికి సహాయం అందించటం చాలా గొప్ప విషయం. సహాయం చేయటం ఒక ఎత్తు, ఆ సహాయం ఆపదలో ఉన్నవారికి అందించటం చాలా ముఖ్యం, అలాంటి వారికి ఆర్థిక సహాయాన్ని అధించే విదంగా తోడ్పడిన ప్రభుత్వ ఉపాధ్యాయులు అయినటువంటి వరకా రామారావు కి మా అభినందనలు తెలిపారు అందులో భాగంగా స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ శ్రీవ్యాల్ మాట్లాడుతూ స్ఫూర్తి ఫౌండేషన్ ఒక వేదిక, ఈ వేదిక ఉద్దేశ్యం సమాజంలో చదువుకునే పట్టుదల ఉన్న వ్యక్తులు వారి ఆర్థిక పరిస్థితి వారి చదువుకు అడ్డంకి కాకూడదు, అలా ఎవరైతే ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారో వారికి మా స్ఫూర్తి ఫౌండేషన్ ఆర్థిక చేయూత అందిస్తుంది. ఈ 2024-25 సంవత్సరం దాదాపు 40 మందికి సహాయం అందించటం జరిగింది, వచ్చే ఏడాది 2025-26 సంవత్సరానికి మెడిసిన్, ఐ ఐ టి ఎన్ ఐ టి ఉన్నత చదువులు చదువుకునే మరో 100 మందికి ఆర్థిక సహాయం అందిస్తామని మా స్ఫూర్తి ఫౌండేషన్ తరుపున హామీ ఇస్తున్నాము. ఇంకో విషయం ఏంటంటే సహాయం పొందిన వారు తిరిగి సమాజానికి మీరు కూడా మానవత్వంతో సేవ చేసే గుణం కలిగి ఉండాలని సూచించారు. మేము సహాయం చేయగలిగిన వారిమీ మాత్రమే, కానీ దాన్ని ముందుండి నడిపించే సేవా భావాలు కలిగివున్న వ్యక్తి వరకా రామారావు మాకు దొరికినందుకు చాలా ఆనందంగా ఉంది. లబ్ధిదారులు సహాయం అని వచ్చిన వెంటనే వారి ఆర్థిక పరిస్థితిని ఇంటికి వెళ్లి తెలుసుకొని మాకు కళ్ళకు కట్టినట్లుగ వారి సమాచారాన్ని మాకు అందించటం వలన ఇంత మందికి సహాయాన్ని అందించాము, ఇది కేవలం రామారావు, వాలంటీర్ల వలన మాత్రమే సాధ్యమైందని తెలిపారు. రానున్న కాలంలో కల్లూరును ఉద్యోగుల హబ్ గా తయారు చేయాలని శ్రీవ్యాల్ వరకా రామారావు కి సూచించారు, దానికి మా సహాయ సహకారాలు మీకు ఎప్పుడు ఉంటాయని తెలిపారు లబ్ధిదారులు ధాతల దాత్రుత్వానికి






హర్షాన్ని వ్యక్తం చేస్తూ ధాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వాలంటీర్లు ఉబ్బన బాబురావు జల్లి రామకృష్ణ, మేక రాజేష్, రామ్మోహన్, , ఉబ్బన నాగరాజు, బి వి లబ్ధిదారులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు .

# జన విజ్ఞాన వేదిక వేసవి శిక్షణా శిబిరం ప్రారంభం

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**
ఖమ్మం లోని నిర్మల్ హృదయ పాఠశాల లో జన విజ్ఞాన వేదిక ,తెలంగాణ సాంస్కృతిక కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరాన్ని ప్రముఖ ఆర్థోపెడిక్ డాక్టర్ కే మహేంద్ర కుమార్ ప్రారంభించారు. ఈ శిక్షణాశిబిరంలో" దేశమును ప్రేమించుమన్నా ...."గేయాన్ని ప్రముఖ రచయిత ,కవి,గాయకులు రౌతు రవి విద్యార్థులకు నేర్పించారు. అనంతరం ప్రధాన కార్యదర్శి యాక్టివిటీ అయిన "మిరాకిల్ ఎక్స్పోజర్ "ను ఎస్విఆర్ పురుషోత్తమరావు, అలవాల నాగేంద్రం ,పీ వీ అప్పారావు, వి మోహన్ నిర్వహిం చారు. దీనిలో గాజు పెంకుల పై నడవడం ,అరచేతిలో హారతి కర్పూరం ,నాలుక పై హారతి కర్పూరం వెలిగించి మింగడం, నాలుకలో త్రిశూలం గుచ్చుకోవడం, అరచేతిలో రంధ్రం మొదలైన అంశాలపై విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. అలాగే "రోజుకో పద్యం" లో భాగంగా ప్రముఖ రచయిత్రి పురిమళ్ల సునంద తెలుగు పద్యాన్ని నేర్పించారు. అనంతరం "గణితంలో గమ్మత్తులు" గురిం చి నరసింహారావు, శివన్నారాయణ వివరించారు. పాఠశాల యాజమాన్యం వారు హాజరైన వారందరికీ మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం ఉదయం 8 గంటల నుంచి 11:30 గంటల వరకు జరిగింది . వారం రోజులపాటు ఇదే సమయంలో ప్రతిరోజు





వివిధ అంశాలపై శిక్షణ ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో జెవివి రాష్ట్ర ఉపాధ్యక్షులు అలవాల నాగేశ్వరరావు ,రాష్ట్ర కార్య దర్శి వర్గ సభ్యులు ఎల్వీ రెడ్డి ,టి. శివన్నారాయణ ,రాష్ట్ర కమిటీ సభ్యులు డి అరుణశ్రీ, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి. మోహన్, కె రామారావు జిల్లా బాధ్యులు ఆర్ శ్రీరాములు, ఎన్ ఏసోబు ,పి.రామకృష్ణ ,టి రామకృష్ణ,అకడమిక్ కమిటీ కన్వీనర్ ఈ. వెంకటేశ్వర్లు ,డాన్ బాస్కో, తాత రాఘవయ్య, విజయలక్ష్మి, వీరనారాయణ, నాగేశ్వరరావు,టి పి ఎస్ కే బాధ్యులు విప్లవ కుమార్,వసుంధర, మల్లికా తదితరులు పాల్గొన్నారు.

# బి ఆర్ ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం

**-చేసిన నియోజకవర్గ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు**
**-బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు పోట్రు ప్రవీణ్**

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ ఏప్రిల్ 28 :**



బి ఆర్ ఎస్ పార్టీ ఎల్కతుర్తి లో జరిగిన రజతోత్సవ భారీ మహాసభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకులు పోట్రు ప్రవీణ్ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఊహించలేని విధంగా జనాలు తండోప తండాలుగా వచ్చి కేసీఆర్ భారీ మహాసభను ఊహించలేని విధంగా విజయవంతం చేశారని, ప్రజలు రాబోవు రోజుల్లో మరల బి ఆర్ ఎస్ పార్టీ అధినేత కెసిఆర్కే పగ్గాలు అప్పచెప్పుతారని ఆయన జోష్యం చెప్పారు స్వచ్ఛందంగా తరలివచ్చిన అశేష ప్రజానీకానికి ఆయన పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు

# అనాధ శవానికి అంత్యక్రియలు చేసిన అన్నం ఫౌండేషన్

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**




ఇటీవల రఘునాధపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలోని వివి పాలెం లో 35 సంవత్సరాల గుర్తుతెలియని మతిస్థిమితం లేని యువకుడు మృతిచెందగా పోలీసు వారు ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల మార్చురీకి మృతదేహాన్ని తరలించి భద్రపరిచారు. ఇప్పటివరకు మృతదేహం కొరకు ఎవరూ రానందున అనాధ శవంగా భావించిన పోలీసులు శవ పరీక్ష చేయించి మృతదేహాన్ని అంత్యక్రియలు చేయుట కొరకు ఖమ్మం నగరానికి చెందిన అన్నం ఫౌండేషన్ కి సమాచారం ఇవ్వగా మార్చురీ వద్దకు అన్నం ఫౌండేషన్ చేరుకొని పోలీసులు వైద్యశాల సిబ్బంది సమక్షంలో మృతదేహాన్ని మార్చురి నుండి స్వాధీనం చేసుకొని తెల్ల వస్త్రంతో చుట్టి పూలదండలతో గౌరవించి బల్లేపల్లి వైకుంఠ దామానికి మృతదేహాన్ని తరలించి దహన సంస్కారం చేశారు.

# గోపాలమిత్ర ద్వారా రైతులకు ఎనలేని సేవలు

## -జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ నాగేశ్వరరావు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
గోపాల మిత్ర సూపర్వైజర్ శంకరయ్య రైతులకు అనేక సేవలు అందించారని జిల్లా పశుగణాభి వృద్ధి సంస్థ చైర్మన్ కొర్లకుంట్ల నాగే శ్వరరావు అన్నారు. మండలం లోని కొత్తకొత్తూరు గ్రామంలో సూపరై ్వజర్ శంకరయ్య పదవీవిరమణ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. .రైతుల ప్రయోజనాల కోసం నిరంతరం పని చేశారని అన్నారు .ఆయన ఉద్యోగం కు మాత్రమే విరణమణ కానీ సేవలకు కాదని అన్నారు. ఆయన సేవలు రైతులకు ఇంకా చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో పశు వైద్యాది ,కారులు సంజన్రెడ్డి, ఆశోక్, గోపాలమిత్ర లు బి.నారాయణ, ఆంజనేయులు,తాజ్బాషా. మస్తాన్. రాము,సైదయ్య, అరుణ,వెంకటేశ్వర్లు, ప్రసాద్,నాగేశ్వరరావు, వెంక టాది.నరేష్, పాండురంగయ్య తదితరులు పాల్గొన్నారు.



# నేటి నుండి శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

మండల పరిధిలోని అయ్యవారిగూడెం గ్రామంలో ఏం చేసియున్న శ్రీ సమ్మక్క సారల అమ్మవార్ల మహా జాతర ఉత్సవములు నేడు మంగళవారం ఘనంగా ప్రారంభించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు, పూజారి ఎదురు నాగిరెడ్డి తెలియజేశారు. మంగళవారం సాయంత్రం నాలుగు గంటలకు అమ్మవార్ల గ్రామ ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించి ఉత్సవములు ప్రారంభించనున్నట్లు తెలిపారు.30వ తారీకు బుధవారం ఉదయం 10 గంటల నుండి సమ్మక్క సారలమ్మ అమ్మవార్లకు పుట్టింటి,అత్తింటివార్ల నుండి పసుపు కుంకుమలు తీసుకొని రావడం జరుగు తుందన్నారు.సాయంత్రం నాలుగు గంటలకు సారలమ్మ గోవింద రాజులను గ్రామస్తుల, భక్తుల ఆధ్వర్యంలో గద్దె పైకి తీసుకురావడం జరుగుతుందన్నారు.మే 1 తారీకు గురువారం ఉదయం 10 గంటలకు సమ్మక్క సారలమ్మ అమ్మవార్లకు గ్రామ పెద్దలు పసుపు కుంకుమలు సమర్పిస్తారని తెలిపారు. సాయంత్రం నాలుగు గంటలకు సమ్మక్క పగటిద రాజులను మేళ తాళాలతో వేదిక పైకి తీసుకుని వస్తారని తెలిపారు.2 వ శుక్రవారం ఉదయం 9 గంటలకు శ్రీ సమ్మక్క సారలమ్మలకు బోనాలు, మొక్కుబడులు గ్రామస్తులు,భక్తులు చెల్లిస్తారని తెలిపారు. సాయంత్రం నాలుగు గంటల నుండి సమ్మక్క, సారలమ్మ అమ్మవార్ల వనప్రవేశం జరుగు తుందని ఈ మహా జాతర ఉత్సవములకు మండల పరిధిలోని అన్ని గ్రామాల నుండి భక్తులు అత్యధిక సంఖ్యలో వచ్చి పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవార్ల అనుగ్రహం పొందాలని పూజారి నాగిరెడ్డి తెలిపారు.





# ఇంటర్ విద్యార్థిని గౌతమికి నగదు ప్రోత్సాహం


**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):**



మండల పరిధిలోని రావినూతల గ్రామానికి చెందిన చేబ్రోలు గౌతమి ఇంటర్ ప్రథమ సంవత్సర ఫలితాల్లో తన ప్రతిభను చాటి 470 గాను 467 మార్కులు సాధించడం పట్ల ఖమ్మం కు చెందిన శ్రీనగర్ కాలనీ విశ్రాంత ఉద్యోగ సంక్షేమ సేవా సంఘం నిర్వాహకులు బి వీరయ్య తమ సంఘ సభ్యులతో కలిసి సోమవారం ప్రత్యేక అభినం దనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని గౌతమి ఓ పక్క తల్లిదండ్రులను కోల్పోయినప్పటికీ మరోపక్క మనోధైర్య ంతో విద్య పట్ల శ్రద్ధ వహించి ఇంటర్ ప్రథమ పరీక్షలో ప్రతిభను చాటి ఉత్తమ ఫలితాలను సాధించటం అభినందనీయమన్నారు. గౌతమికి తమ సంఘ సభ్యులంతా కలిసి సంఘ కార్యాలయంలోరూ. 25,000 లను నగదును వితరణగా అందించారు. ఆమె స్ఫూర్తితో విద్యార్థుల ందరూ శ్రద్ధతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. పేద విద్యా ర్థులకు తమ సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మన్నేపల్లి సత్యనారాయణ, గోగినేని వెంకటేశ్వర్లు, చిత్తలూరి రామారావు, ప్రసాద్ రెడ్డి, జానయ్య, డా.ఎస్ జైసింహ, మాజీ జెడ్పిటిసి బానోతు కొండా, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# గోపాలమిత్ర ద్వారా రైతులకు ఎనలేని సేవలు

### -జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ నాగేశ్వరరావు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

గోపాల మిత్ర సూపర్వైజర్ శంకరయ్య రైతులకు అనేక సేవలు అందించారని జిల్లా పశుగణాభి వృద్ధి సంస్థ చైర్మన్ కొర్లకుంట్ల నాగేశ్వరరావు అన్నారు. మండలం లోని కొత్తకొత్తూరు గ్రామంలో సూపర్వైజర్ శంకరయ్య పదవీవిం మణ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రైతుల ప్రయోజనాల కోసం నిరంతరం పని చేశారని అన్నారు .ఆయన ఉద్యోగం కు మాత్రమే విరణమణ కానీ సేవలకు కాదని అన్నారు. ఆయన సేవలు రైతులకు ఇంకా చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో పశు వైద్యాధి కారులు సంజన్రెడ్డి, ఆశోక్,గోపాలమిత్ర లు బీ.నారాయణ, ఆంజనేయులు,తాజ్పాషా. మస్తాన్.రాము,సైదయ్య, అరుణ,వెంకటేశ్వర్లు, ప్రసాద్,నాగేశ్వరరావు, వెంకటాది.నరేష్, పాండురంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దంపతులు బస్సులు ఆపేవారైతే మీ సమావేశం జరిగేనా ????

### -నియోజకవర్గంలో ప్రస్తుత అభివృద్ధి ఎలా ఉంది.,-అప్పటి అభివృద్ధి ఎలా ఉంది

### -కల్లూరు ఏఎంసీ మహిళా చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి ధ్వజం






**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ ఏప్రిల్ 28 :**

పట్టణం లో గల వ్యవసాయ మార్కెట్లో సోమవారం విలేకరుల సమావేశం జరిగింది ఇట్టి సమావేశంలో ఏఎంసీ మహిళా చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి మీడియాతో మాట్లాడుతూ గత పదేళ్ల బి ఆర్ ఎస్ పార్టీ పాలనలో సత్తుపల్లి నియోజకవర్గంలో అభివృద్ధి చెందిందా ??? లేదా ??? అని ఆమె ఆమె బిఆర్ఎస్ పార్టీ నాయకులపై ధ్వజమెత్తారు ఎమ్మెల్యే దంపతులు సత్తుపల్లి నియోజకవర్గానికి సేవలు అందించే భాగంలో కేవలం సమాజానికి సేవలందించాలని ప్రతిక్షణం పరితపిస్తూ ఉంటారని ఆమె అన్నారు బిఆర్ఎస్ పార్టీ నాయకుల్లాగా దోచుకునే వారు కాదని ఆమె మరోసారి నిరూపించారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వము గత సంవత్సరం ఆరు నెలల్లో అనేక సంక్షేమ పథకాల్లో భాగంగా అభివృద్ధి దూసుకుపోతుందని ఆమె అన్నారు నిన్న జరిగిన ఎల్క తుర్తి బిఆర్ఎస్ పార్టీ సమావేశంలో ఖమ్మం జిల్లాకు చెందిన జిల్లా అధ్యక్షులు తాతా మధు ఇష్టానుసారంగా మాట్లాడటం తగదు అని ఆమె అన్నారు అంతేకాకుండా సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే దంపతులు మీ సమావేశానికి బస్సులో ఆపినట్లైతే ఎల్కతుర్తి సమావేశం ఎలా జరిగిందో సమాధానం చెప్పాలని ఆమె బిఆర్ఎస్ పార్టీ నాయకులకు సూటి ప్రశ్న వేశారు అలానే కాకుండా రాజకీయాలు ఎప్పటికీ శాశ్వతం కాదని ప్రేమ ఆప్యాయత అనురాగం బంధాలు అనేవి శాశ్వతమని ఆమె అన్నారు గత బి.ఆర్ పార్టీ పదేళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రం అప్పులు ఊబిలో పడిపోయిందని అట్టి అప్పులు ఊబి నుండి ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో అప్పులన్నీ తీర్చుకుంటూ రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా చేసుకొంటూ వస్తుందని ఆమె ఎద్దేవ చేశారు. ఏది ఏమైనా ప్రస్తుత ఎమ్మెల్యే దంపతులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ నియోజకవర్గంలో కులము మతము అనే భేదాభిప్రాయాలు చూడకుండా ప్రతి ఒక్కరికి న్యాయం చేకూర్చేలా వారు చూస్తున్నారని అన్నారు ఇంకెప్పుడూ ఇటువంటి అసత్య ఆరోపణలు చేయటం మానుకోవాలని ఆమె బిఆర్ఎస్ పార్టీ నాయకులకు సూచించారు అంతేకాకుండా అప్పటి బి.ఆర్ఎస్ పార్టీ పాలల్లో కాంగ్రెస్ కార్యకర్తలు ఎక్కడ కూర్చున్నా నిల్చున్న కూడా పోలీసులతో అక్రమ అరెస్టులు చేయించిన గనుక కూడా బిఆర్ఎస్ పార్టీకి దక్కిందని ఆమె అన్నారు కానీ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే దంపతుల భావాలు అటువంటివి కాదని మరోసారి ఆమె సూచించారు అందుకే తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం నేర్పి కాంగ్రెస్ పార్టీకి పగ్గాలు అప్ప చెప్పారని ఆమే తన ఆనందాన్ని చాటుకున్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన వధూవరులను జతపరిచిన దైవజనులు స్టీఫెన్ చిట్టిబాబు,మోజేష్ కొర్ని

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**





మండల పరిధిలోని గువ్వల గూడెం గ్రామంలో పాస్టర్ జయరాజు కుమారుడు వరు డు కిరణ్ పాస్టర్ గద్దల లూకారాజు కుమార్తె వధువు గ్రేస్ లకు పరిశుద్ధ వివాహము దైవజనులు రెవరెండ్ స్టీఫెన్ చిట్టిబాబు,నిస్సి ఫెయిత్ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు పాస్టర్ మోజేష్ కొర్ని, హైదరాబాద్ వారిచే పరిశుద్ధ వివాహం జరిపించారు.వివాహం అనంతరం నూతన వధూవరులకు దైవజనులు చిట్టిబాబు,మోజేష్ ప్రత్యేక ప్రార్థన చేసి ఆశీర్వాదాలు అందించారు.ఈ వివాహ కార్యక్రమంలో అనేక ప్రాంతాల నుంచి దైవజనులు,బంధువులు,స్నేహితులు, రక్తసంబంధీకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగ సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పార్టీ సమావేశం

**ఎర్రుపాలెం, సూర్య మేజర్ న్యూస్:-**




రైతాంగ సమస్యలపై సిపిఎం డివి జన్ స్థాయి సమావేశం చింతకాని మండలం నాగలవంచ లో సోమ వారం నిర్వహించారు . ఈ సమా వేశానికి ఎర్రుపాలెం మండలం నుండి సిపిఎం పార్టీ నాయకులు హాజరయ్యారు .డివిజన్ స్థాయిలో సమావేశంలో చర్చ జరిగింది. ప్రతి గ్రామంలో కమిటీ వేసి గ్రామాల్లో ఉన్న సమస్యలు తీసుకొని వాటిని పరిష్కరించడానికి డివిజన్ స్థాయిలో విస్తృతంగా చర్చించి, పరిష్కారం కోసం కృషి చేస్తామని జిల్లా నాయకులు డి .వీరయ్య అన్నారు .కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ రావు, హనుమంతరావు, వెంకట రామయ్య, జోగయ్య, వెంకటేశ్వర్లు ,ప్రభా కర్, వెంకటనారాయణ, వెంకటనారాయణ రెడ్డి, వెంకటేశ్వర రావు, కిషోర్, వేముల వెంకటేశ్వరరావు, వీరాంజనేయులు, రాజు తదితరులు.

# భూ భారతి చట్టంతో భూ సమస్యల పరిష్కారం...

### -సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి
### -వేంసూరు లో నిర్వహించిన భూభారతి చట్టం అవగాహన సదస్సులో పాల్గొన్న ఎమ్మెల్యే

**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్**

భూ భారతి- కొత్త ఆర్ఓఆర్- 2025 తో భూ సమస్యలు వేగంగా పరిష్కారం అవుతాయని సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి అన్నారు. సోమవారం వేంసూరు మండలం, కందుకూరులోని సాయి సింధు ఫంక్షన్ హాల్లో జరిగిన భూ భారతి (భూమి హక్కుల) చట్టం-2025 పై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఎమ్మెల్యే, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి మాట్లాడుతూ, గత ప్రభుత్వం నియంతృత్వ పోకడలతో ఎవరిని సంప్రదించకుండా ధరణి చట్టం ప్రవేశపెట్టి చాలా మంది రైతులను కష్టాల పాలు చేసిందని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం డిప్యూటీ సీఎం, వ్యవసాయ, రెవెన్యూ శాఖల మంత్రివర్యులు, నిపుణులు, రైతులు, మేధావులతో చర్చించి నూతన చట్టం తీసుకొని వచ్చారని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం ప్రజలు కోర్టులో పోరాడాలంటే అవసరమైన ఉచిత న్యాయ సలహా కూడా ప్రభుత్వమే అందిస్తుందని తెలిపారు. భూ భారతి చట్టం ప్రకారం రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ న్యాయబద్ధంగా జరుగుతుందని అన్నారు.భూ హక్కుల రికార్డులపై అధికారులు ఇచ్చిన ఆర్డర్ పై అభ్యంతరాలు ఉంటే రెవెన్యూ డివిజన్ అధికారి, జిల్లా కలెక్టర్ వద్ద అప్పీలు చేసుకునే అవకాశం ఉందని, గతంలో సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని అన్నారు. ప్రతి సమస్యపై క్షుణ్ణంగా చర్చించి వాటికి పరిష్కార మార్గాలు పొందుపర్చి భూ భారతి చట్టం ప్రవేశపెట్టిందని అన్నారు. కార్యక్రమంలో కల్లూరు ఆర్డీఓ ఎల్. రాజేందర్ గౌడ్ భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించి, వారి సందేహాలను నివృత్తి చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భూ భారతి చట్టం ద్వారా పక్కాగా భూ సరిహద్దులు నిర్ణయిస్తారని, రైతులకు, భూ హక్కుదారులకు ఉచిత న్యాయ సహాయం అందుబాటులో ఉంటుందని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం అధికారులు అందించిన ఆర్డర్ల పై సంతృప్తి చెందకుంటే అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని అన్నారు. వారసత్వం, వీలునామా ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి రికార్డుల్లో మ్యుటేషన్ చేస్తారని, నిర్ణీత గడువు 30 రోజుల లోగా మ్యుటేషన్ పూర్తి చేయకుంటే ఆటోమేటిక్ గా మ్యుటేషన్ జరుగుతుందన్నారు. భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి






మ్యాప్ తయారు చేయాల్సి ఉంటుందన్నారు. భూముల విస్తీర్ణం మార్పులు, చేర్పులకు అవకాశం ఉందని తెలిపారు. భవిష్యత్తులో మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లు భూమికి భూ దార్ కార్డు అందించడం జరుగుతుందని అన్నారు. పెండింగ్ సాదా బైనామాల పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ దోమ ఆనందబాబు, వేంసూరు తహసీల్దార్ బాబ్జి ప్రసాద్, ఎంఏఓ రామ్మోహన్ రావు, ఏపీఎం అలివేలు, ఏఎంసి వైస్ చైర్మన్ గొర్ల వెంకటప్పా రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ గొర్ల సంజీవ రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# గోపాలమిత్ర ద్వారా రైతులకు ఎనలేని సేవలు

### -జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ నాగేశ్వరరావు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

గోపాల మిత్ర సూపర్వైజర్ శంకరయ్య రైతులకు అనేక సేవలు అందించారని జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ కొర్లకుంట్ల నాగేశ్వరరావు అన్నారు. మండలం లోని కొత్తకొత్తూరు గ్రామంలో సూపర్వైజర్ శంకరయ్య పదవీవిరమణ వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రైతుల ప్రయోజనాల కోసం నిరంతరం పని చేశారని అన్నారు.ఆయన ఉద్యోగం కు మాత్రమే విరణమణ కానీ సేవలకు కాదని అన్నారు.ఆయన సేవలు రైతులకు ఇంకా చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారులు సంజన్రెడ్డి, ఆశోక్,గోపాలమిత్ర లు బీ.నారాయణ, ఆంజనేయులు,తాజ్పాషా. మస్తాన్.రాము,సైదయ్య, అరుణ, వెంకటేశ్వర్లు, ప్రసాద్,నాగేశ్వరరావు, వెంకటాది.నరేష్, పాండురంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# వాడవాడలా మేడే ఉత్సవాలు

### -సిపిఐ(ఎం) ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్.

**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**

ఏప్రిల్ 28 ఖమ్మం నగరం ఖానాపురం హవేలి : మే ఒకటో తేదీన ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని ఖమ్మం డివిజన్ వ్యాప్తంగా అన్ని కార్మికవాడల్లో ఘనంగా నిర్వహించాలని సిపిఐ(ఎం)ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం ఖానాపురం హవేలీ సిపిఐ(ఎం) పార్టీ ఆఫీసులో గొర్రెముచ్చు నాగేశ్వరావు అధ్యక్షతన మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో విక్రమ్ పాల్గొని మాట్లాడుతూ ఈ పెట్టుబడిదారీ సమాజంలో కార్మికులు పని ఒత్తిడి తట్టుకోలేక వేతనాలు సరిపోక, తాము చేస్తున్న ఉద్యోగానికి ఉపాధికి భద్రత లేక త్రిశంకు స్వర్గంలో కొట్టుమిట్టాడుతున్నారని వారిని ఆదుకొని కార్మిక హక్కులను చట్టాలను కాపాడాల్సిన ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోకపోగా ఉన్న చట్టాలకు తూట్లు పొడిచి కార్మిక వ్యతిరేక విధానాలను నిస్సిగ్గుగా అమలు చేస్తున్నాయని విమర్శించారు. మరోపక్క కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యవసర వస్తువుల ధరలు పెంచి కార్మికులపై ముప్పేట దాడి చేస్తున్నారని భవిష్యత్తులో కార్మికులంతా ఐక్యంగా ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. కారల్ మార్క్స్ చెప్పిన విధంగా ప్రపంచకార్మికులారా ఐక్యం కండి పోరాడితే పోయేదేమీ లేదు



బానిస సంకెళ్లు తప్ప అనే నినాదంతో మేడే స్ఫూర్తితో కార్మికులంతా మే ఒకటో తారీఖున కార్మిక జెండాలను ఎగరవేయాలని కోరారు. ఖమ్మం డివిజన్ వ్యాప్తంగా అన్ని మండలాల్లో కార్పొరేషన్ డివిజన్లలో కార్మిక జెండాలు రెపరెపలాడే విధంగా కార్యకర్తలంతా కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఖానాపురం హవేలి మండల కార్యదర్శి దొంగల తిరుపతిరావు, మండల కమిటీ సభ్యులు గాలి వెంకటాద్రి, పోతురాజు వెంకటి, తిప్పర్తి నరసింహారావు, వంగూరి రమ, దంతాల నరసింహారావు, జట్ల ఆనందరావు, అమరబోయిన అంజని, చారు ప్రసాద్, మంగమ్మ, నాగమణి, నల్లమల సత్యనారాయణ, మాచర్ల గోపాల్, వేదగిరి మురహరి తదితరులు పాల్గొన్నారు.

# వేపకుంట్ల గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

**రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్**



ఏప్రిల్ 28 రఘునాథ పాలెం మండలం వేప కుంట్ల గ్రామంలో ఆడ హక్క కమిటీ కన్వీనర్ వాంకుడోత్ దీపక్ నాయక్ లేళ్ల నారాయణ కి సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద 60 వేల రూపాయలు చెక్కుపంపిణీ చేశారు .

ఈ కార్యక్రమంలో వేపకుంట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు బండి నాగేశ్వరరావు, అరవికట్ల సుధీర్, గుణగంటి రామారావు, అరివికట్ల ప్రేమ్ కుమార్, కూరాకుల నర్సయ్య, గుణగంటి బాబు, మేక రమణాధం, డీలర్ రాంబాబు తదితరులు చెక్కును అందించారు.

# బీఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతం పట్ల మాజీ ఎంపీ నామ కృతజ్ఞతలు

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

వరంగల్ ఎల్కతుర్తి లో ఘనంగా నిర్వహించిన బీఆర్ఎస్ రజతోత్సవ సభ ప్రజల మద్దతుతో విజయవంతం అయ్యిందని బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ సభకు రాష్ట్రం నలుమూలల నుంచి లక్షలాది మంది తరలివచ్చి పాల్గొనడం బీఆర్ఎస్ పార్టీపై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని మరోసారి స్పష్టంగా వెల్లడించిందన్నారు. పార్టీ అధ్యక్షుడు శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు దిశా నిర్దేశ్యం ఈ సభలో చెప్పిన మాటలు ప్రతి కార్యకర్తకు, ప్రతి నాయకుడికి కొత్త ఉత్సాహాన్ని ఇచ్చాయని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమం నుంచి పది ఏళ్ల బీఆర్ఎస్ పాలన ద్వారా రాష్ట్రాభివృద్ధికి బీఆర్ఎస్ చేసిన చరిత్రాత్మక కృషిని ఈ సభ ద్వారా గుర్తు చేసుకోవటం జరిగింది అన్నారు. ఈ సభ విజయానికి కారణమైన ప్రజలకు, కార్యకర్తలకు, నాయకులకు మరి ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా



నుండి పెద్ద ఎత్తున తరలివచ్చిన గులాబీ శ్రేణులకు నామ కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సభ విజయవంతం కావడమే కాదు, భవిష్యత్తులో బీఆర్ఎస్ నాయకత్వంలో తెలంగాణను మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని ప్రతి ఒక్కరి అభిలాష స్పష్టమైందని సభ విజయవంతానికి శ్రమించిన బీఆర్ఎస్ నాయకులు, జిల్లా నుంచి గ్రామస్థాయి వరకు పని చేసిన కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు, యువజన విభాగం, అన్ని అనుబంధ సంఘాల ప్రతినిధులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో ప్రజల ఆశయాలను నెరవేర్చడమే బీఆర్ఎస్ లక్ష్యమని ప్రజల అభివ ానం తో మరింత బాధ్యతాయుతంగా ముందుకు సాగుతామన్నారు.

# పువ్వాడ ఉదయ్ నగర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల కేటాయించండి

**రఘునాథపాలెం సూర్య మేజర్ న్యూస్**

ఏప్రిల్ 28 రఘునాథపాలెం మండల కేంద్రంలోని పువ్వాడ ఉదయ్ నగర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల ను కేటాయించమని నేడు జిల్లా కలెక్టర్ వారి కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ లో జిల్లా రెవిన్యూ శాఖా అధికారికి వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా పువ్వాడ ఉదయ్ నగర్ గ్రామం ఏర్పడి 9 సంవత్సరాలు అవుతున్నప్పటికి ప్రతి సారి విద్యాశాఖ వారిని ఎన్నో సార్లు అడిగిన ఏర్పాటుకు ముందుకు రాలేదు. గత గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టర్ ముజమిల్ ఖాన్ కి పువ్వాడ నగర్ గ్రామం లో సుమారు 200 నుండి 250 మంది విద్యార్థులు ఉన్నారు అని తెలియచేయగ వెంటనే స్పందించినవారు తన సొంత నిధుల నుండి 5లక్షలు కేటాయిస్తునట్టు గ్రామం లో ఖాళీగా ఉన్న డబల్ బెదురూమ్ సముదాయం లో ప్రభుత్వ పాఠశాల ఏర్పాటు కు ఏర్పాట్లు చెయ్యాలని ఆదేశించారు అయినప్పటికీ అధికారులు ఇప్పటికి పాఠశాల ఏర్పాటు పనులు ప్రారంభించకపోవడం తో నేడు గ్రామం పెద్దలు షేక్ సిద్దిక్, జక్కం స్వాతి, కొమ్ము సుధాకర్, షేక్ సాధిక్ పాషా గ్రీవెన్స్ లో జిల్లా



కలెక్టర్ అందుబాటులో లో లేకపోవడం తో జిల్లా రెవెన్యే అధికారికి వినతిపత్రం అందించగా వారు అక్కడే ఉన్న విద్యాశాఖ వారికీ పాఠశాల ఏర్పాటు పనులు ప్రారంభం లో ఏర్పాటు చెయ్యాలని సూచించారు.

---

# అభివృద్ధి పనులకు సహకరించాలి...

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**-భూ సేకరణలో నష్టపోతున్న బాధితులకు ప్రభుత్వంచే మెరుగైన నష్టపరిహారం.**

**-నేషనల్ హైవే భూసేకరణ బాధితులతో సమన్వయ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**

జాతీయ రహదారుల అభివృద్ధి పనులకు సహకరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం ఖమ్మం ఆర్డీవో కార్యాలయం లోని ఆర్డీవో ఛాంబర్ లో నేషనల్ హైవే ప్రాజెక్ట్ భూ సేకరణ బాధితులతో కలెక్టర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. చింతకాని మండలంలోని కోదుమూరు, వందనం గ్రామాల్లో భూసేకరణ చేసే భూ యజమానులు, రైతులతో కలెక్టర్ నష్టపరిహారం పై చర్చించారు. రైతులు తమ యొక్క సమస్యలను కలెక్టర్ కు విన్నవించారు .ఇప్పటికే జాతీయ రహదారి సూర్యాపేట దేవరపల్లి రోడ్డు వలన పొలాలు నష్టపోయి ఉన్నామని, అదే విధంగా గ్రామాల నుండి అమరావతి నాగపూర్ రోడ్డు రావడం ఈ రెండు రోడ్ల వలన గ్రామంలో చిన్న సన్న కారు రైతులు భూములు పూర్తిగా కోల్పోతున్నామని ఆవేదన తెలిపారు. కోదుమూరు, వందనం గ్రామాల రైతులు అత్యధిక నష్టపోయి ఉన్నామన్నారు. భూమిలో ఉన్న పైపులు, కట్టడాలు, ఇప్పుడు ఉన్న పంటలు సుబాబులు జామాయిలు చెట్లలను సర్వే చేసి మాకు అవార్డు కాపీ పాస్ చేసిన తర్వాత మేము కూడా సహకరిస్తామని రైతులు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, భూ సేకరణ కు అవార్డ్ పాస్ చేసినట్లు, ప్రభుత్వ పరిధిలో ఉన్న మెరుగైన పరిహారం అందజేయుటకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ప్రత్యేక చొరవతో గ్రామాలకు ప్రత్యేకమైన సర్వీస్ రోడ్ ముంజూరుకు చర్యలు తీసుకున్నారని అన్నారు.

హైవే తో మిగులు భూములకు సర్వీస్ రోడ్ వలన మంచి డిమాండ్ పెరుగుతుందని స్థానిక ప్రజలకు ఉపయోగంగా ఉంటుందని కలెక్టర్ వివరించారు.ఈ సమావేశంలో ఖమ్మం ఆర్డీవో నరసింహారావు, చింతకాని మండల తహసీల్దార్ అనంతరాజు, నేషనల్ హైవే అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

---

# నీట్ ప్రవేశ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి.......

**-అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి**

**-6 పరీక్షా కేంద్రాల్లో 2739 మంది విద్యార్థులకు ఏర్పాట్లు**

**-నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**

వైద్య కళాశాలల్లో ప్రవేశాల నిమిత్తం మే 4న జరిగే నీట్ యు.జి. ప్రవేశ పరీక్షను జిల్లాలో పకడ్బందీగా ఏర్పాట్లు చేసి నిర్వహించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు.సోమవారం అదనపు కలెక్టర్, అదనపు డిసిపి ప్రసాద రావు తో కలిసి, కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మంజిల్లా పరిధిలో మే 4న జరిగే నీట్ యు.జి. ప్రవేశ పరీక్ష రాసే 2739 మంది విద్యార్థుల కోసం 6 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని రకాల వసతులు కల్పించామని అన్నారు.పరీక్షకు ఒక రోజు ముందే పరీక్షా కేంద్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ఎక్కడా ఎటువంటి మాల్ ప్రాక్టీస్ నమోదు కాకుండా జాగ్రత్తలు వహించాలని, సీసీటీవీ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేసి పరీక్షను క్షుణ్ణంగా పర్యవేక్షించాలని అన్నారు.ఔ 4న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1-30 నిమిషాల వరకు విద్యార్థులను పరీక్ష కేంద్రాల్లోకి అనుమతి ఇవ్వాలని, మధ్యాహ్నం 1-30 నిమిషాలకు గేట్ మూసి వేయడం జరుగుతుందని, 1-40 లోపు విద్యార్థులు డాక్యుమెంట్ వెరిఫికేషన్ (ఐడి కార్డు అలాటెడ్ సెంటర్) పూర్తి చేసుకుని పరీక్ష హాల్ కు చేరుకోవాలని సూచించారు. నీట్ ప్రవేశ పరీక్ష మధ్యాహ్నం 2.00 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు జరుగుతుందని అన్నారు. ఈ సమావేశంలో నీట్ జిల్లా నోడల్ అధికారి నరేంద్ర కుమార్, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి డా. బి. కళావతి బాయి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, ఎస్ఇ ట్రాన్స్కో శ్రీనివాసా చారి, తహశీల్దార్లు రవి కుమార్, రాంప్రసాద్, విల్సన్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

## గంటల వెంకట నరసమ్మకు నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు...



**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-**

మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయ కులు గంటల వెంకటాచారి మాతృమూర్తి గంటల వెంకట నరసమ్మ అనారోగ్యంతో మృతి చెందినారు. ఈ విషయం తెలుసుకున్న తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోపిశెట్టి వెంకటేశ్వర్లు, శీలం కోటిరెడ్డి, ఎర్రి నరసింహారావు, కేశవరెడ్డి, గంటల వెంకటాచారి, అయిలూరి శ్రీనివాస్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులలో దరఖాస్తుల స్వీకరణ...

**-తహశీల్దార్లు వెంకటేశ్వర్లు, తఫజ్జుల్ హుస్సేన్ లు.**

**-భూ భారతి చట్టంతో భూ సమస్యలు వేగంగా పరిష్కారం**

**-నేలకొండపల్లి మండలం అనాసాగరం, మంగ్రాజుపల్లి, చందాపురం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులను నిర్వహించిన తహశీల్దార్లు.**







**ఖమ్మం (సూర్య బ్యూరో):/నేలకొండపల్లి, ఏప్రిల్ -28**

భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని, గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తుల స్వీకరిస్తున్నట్లు తహశీల్దార్లు వెంకటేశ్వర్లు, తఫజ్జుల్ హుస్సేన్ లు అన్నారు. ఆదివారం నేలకొండపల్లి మండలం అనాసాగరం, మంగ్రాజుపల్లి, చందాపురం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, భూ సమస్యలకు సంబంధించి రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్లు మాట్లాడుతూ, రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు, రిజిస్ట్రేషన్, ముటేషన్, నిషేధిత భూములు, ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. రైతులకు, అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య, గ్రామీణ ప్రజల, రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు. హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు భూ భారతి లో అవకాశం ఉందన్నారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చున్నారు. భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని తెలిపారు. భూదార్ కార్డుల జారీ జరుగుతుందన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని, మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి, ఎవరైనా ప్రభుత్వ, భూదాన్, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దుచేసే అధికారం చట్టంలో ఉందన్నారు హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు, భూమి హక్కులు ఉంది రికార్డులో లేనివారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా అనాసాగరం గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు సంబంధించి 86, మంగ్రాజుపల్లి గ్రామ రెవెన్యూ సదస్సులో 42 దరఖాస్తులు, చందాపురం గ్రామ రెవెన్యూ సదస్సులో 24 దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులకు అధికారులు రశీదులు అందజేశారు.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల ఆర్ఐలు రవి, మధు, అధికారులు పాల్గొన్నారు.